Regd No H 18.

విడిప్రతి 0-30 పై.

శుక్రవారం 12-6-70

AWAIT
OPENING
★★★
Bombay Dyeing
Mills Show Room
AT NELLORE

ప్రజాబంధు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంవుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 23

వాసవీ ప్రొవిషన్ స్టోర్స్
స్టోరుహవుస్‌సెట - నెల్లూరు.
మీ యింటి ముంగిటిలో మీ నెలవారి దిల్లరసామానంతా ఒకేసారి వచ్చివుంటుంది.
మీ పట్టీని పంపండి.
ఒకసారి పలుకరించండి.
ఫోన్ : 917.

సికిందరాబాదు యుద్ధం–హత్య తర్వాత ఖైరతాబాద్‌లో

కాంగ్రెస్ అభ్యర్థి విజయావకాశాలు సన్నగిల్లాయా?

సికిందరాబాదు మార్కెట్టులో అందరూ చూస్తుండగా 40 నిమిషాలు రెండువర్గాల మధ్య సోడాబుడ్లతో వ్యక్తిగత యుద్ధం లాంటిది జరిగింది. ఒకవ్యక్తి(సాంబయ్య)ని తరిమితరిమి బాంబో 16 బోట్లు పొడిచి చంపారు. అప్పటికి దాని పోలీసులు రంగం మీదికివచ్చి పరిస్థితిని అదుపులోకి తీసుకో రాలేదు.

ఈ దుందాన్ని ప్రత్యేక తెలంగాణా వాద నాయకులు "రాజకీయంగా" వుప యోగించుకుంటున్నారని, ఇది గర్హ్యనీయ మని కాంగ్రెస్ నాయకులు వాపోతున్నారు.

ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టరు చెన్నా రెడ్డి, తెలంగాణా ఐక్యసంఘటన అధ్యక్షుడు వి. వి. రాజు, పత్రికా విలేఖరులను పిలిచి, ఇది రాజకీయమైన హత్యేనని చేస్కొన్న మాట నిజం. ఇది తప్పో ఒప్పో, ఆవిష యముపేము. దాని హింసాకాండ లేకుండా ఈనాడు పట్టణాల్లో ఎన్నికలు, రాజ కీయాలు జరగడం అరుదైపోయింది. దీనికి అందరూ సాధ్యులే.

సికిందరాబాద్ పట్టణంలోకూడా గూండాలమూకలు దొంగసారా వ్యాపా రులు హెచ్చు సంఖ్యలోనే వున్నారు. వీరు అక్కడి నాయకుల్లో కొందరిమధ్య విభ జితులై వున్నారు. అధికారంలోవున్న రాజ

మా హైదరాబాదు విలేఖరి

కీయ వేత్తలకు లాంటి అనుచరవర్గం హెచ్చుగా వుంటుంది. కారణం వీరిలోంచే పిళ్ళని పోలీసులకారినుండి అప్పుడప్పుడు పరిరక్షించవలసి వుంటుంది. అది అధికారంలో వున్నవారికి లేక అలాంటి వారికి సన్నిహితంగా వున్నవారికి మాత్రమే సాధ్యం.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ప్రారంభమయినప్పుడు ఈ సంఘ వ్యతిరేకశక్తులు రెండుగాచీలి కొందరు తెలంగాణా పరిరక్షకులుగా మరికొందరు ఆంధ్రుల సమైక్యతా సంరక్షకులుగా తయారుచ్యారు.

వీరిలో ఒక వర్గానికి సికింద్రాబాద్ మొండాబంటారు హత్యాకాండలో సంబంధం వుందన్న సంగతి అందరికీ తెలిసిందే. కొన్ని మాసాలక్రితం ఇలాంటి సంఘటనే సికిందరాబాదులో జరిగింది. దానికి ప్రతీకారంగా ఈ దుందాంతం జరిగిందనికూడా చెబుతున్నారు.

ఈ పరిస్థితిలో జరిగిన హత్యను రాజకీయమైనదని అనవచ్చునో లేదో నాకు తెలియదు.

ప్రజాస్వామిక పద్ధతిని స్వేచ్ఛగా జరిగిన ఎన్నికలద్వారా ప్రజాభిప్రాయం సేకరణ జరగడానికి బదులు సంఘ శత్రువుల

—కొనవ 5 వ పేజీలో

రామచంద్రారెడ్డిగారి సర్వప్రియత్వానికి అయన సహృదయతే కారణం

అభినందనసభలో శ్రీ అనం సంజీవరెడ్డి



సభాధ్యక్షులు శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారు ఎందువల్లనో లేము ప్రసంగం చేశారు. రామచంద్రారెడ్డి మందివాడు. మంచివాడు ఎన్నికల్లో దిగినందుకు సంతోషం. మంచి వ్యక్తిని దగ్గరకు తీసుకున్నందుకు అనం సంజీవరెడ్డికి అభినందనలు - అన్నారు శ్రీ లక్ష్మీనరసారెడ్డి. రామచంద్రారెడ్డి స్వయంగా సేవ్యంచేసే రైతుని, కూలి ఎక్కడుండేది తెలియని భూస్వామికాదని; ఎం. ఎల్. సి. గా శ్రీ రామచంద్రారెడ్డి రైతులకు ఎక్కువగా వుపకరించే అవకాశం కలిగిందని శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారన్నారు.

పద్మశ్రీ బాలకృష్ణారెడ్డిగారు రామచంద్రారెడ్డిగారికి ఒక పెద్ద పూలమాలవేసి, రెండుమాటలు మాట్లాడుతూ ఈ ఎం.ఎల్. సి. ఎన్నికలో పోటీలేకుండా చేసినప్పటి, అన్ని ఎన్నికల్లోను పోటీలు నివారించవలసిందిగా శ్రీ సంజీవరెడ్డిని కోరారు.

తర్వాత శ్రీ అనం సంజీవరెడ్డి మాట్లాడారు: రామచంద్రారెడ్డి మొదటినుండి

—కొనవ 5 వ పేజీలో

పట్టభద్రుల స్థానానికి నల్గురు అభ్యర్థులు

ఉపాధ్యాయుల స్థానంలో శ్రీ సదాశివరెడ్డి నామినేషన్ ప్రోసివేత

శాసనమండలి రాయలసీమ తూర్పు పట్టభద్రుల స్థానానికి ఐదుగురు నామినేషన్లువేశారు. 1) నేదురుమల్లి జనార్దన రెడ్డి, 2) సి. రంగారెడ్డి, గుండాల పరంధామరెడ్డి, పువ్వాడ వెంకటకృష్ణారెడ్డి, సి. వి. యల్. నారాయణగారలు నామినేషన్లువేశారు.

ఉపాధ్యాయుల స్థానానికి సింగరాజు రామకృష్ణయ్య, తోట పాపయ్య, ఎం. సదాశివరెడ్డిగారలు నామినేషన్లువేశారు.

ఉపాధ్యాయుల స్థానానికి సంబంధించి శ్రీ సదాశివరెడ్డిగారి నామినేషన్ లోని చేయబడింది. నామినేషన్ సమయంలో తీసుకోవలసిన 'ఓత్' అయన తీసుకో లేదని, పరిశీలనరోజుకూడా సకాలంలో వచ్చి తీసుకోలేదని, అందువల్ల అయన నామినేషన్ ప్రోసివేయబడిందని తెలుస్తున్నది. సదాశివరెడ్డి తన నామినేషన్ ప్రోసివేయడం సక్రమంకాదని కలెక్టరుకు పిటిషన్ పెట్టారని; ఇక్కడ న్యాయం జరక్కుంటే కోర్టుకైనా పోవాలనే సంకల్పంలో సదాశివరెడ్డిగారున్నారని తెలుస్తున్నది.

* * *

జనార్దనరెడ్డి పేరును నలుగురు ప్రతిపాదించారు. రోటరీక్లబ్బు అధ్యక్షుడు, గవర్నమెంటు ప్లీడరు శ్రీ పి. వి. రమణారెడ్డి; జి. వ. హైస్కూలు రిటైర్డ్ హెడ్మాస్టరు శ్రీ సి. రామస్వామిరావు; చిత్తూరు న్యాయవాది శ్రీ సి. ఎ. రామకృష్ణనాయుడు; తిరుపతి-వెంకటేశ్వర ఆర్ట్స్‌కాలేజి లెక్చరరు శ్రీ రంగస్వామిగారలు ఆ ప్రతిపాదకులు.

శ్రీ గుండాల పరంధామరెడ్డి వామినేషన్, వై. సి. రంగారెడ్డిగారికి గార్డుగా వేయబడివుంటుందని వూహ. పరంధామరెడ్డిగారు కోవాసి, జనసంఘీయుడు.

తక్కిన అభ్యర్థులలో వై. సి. రంగారెడ్డిగారు పాతవారు. వెంకటకృష్ణారెడ్డిగారు చిత్తూరుజిల్లా లోకల్ బైఅరీ అథారిటీ చేర్మెన్. శ్రీ సి. వి. యల్. నారాయణ చిత్తూరు అడ్వకేటు; వి. జి. సి. సి. సభ్యుడు; ఒకసారి లోక్‌సభకుకూడా పోటీచేసి నట్లు జ్ఞాపకం; మంచి గడుసరిగా కనబడ్డారు.

—కొనవ 4 వ పేజీలో

బలిజకుల ధర్మసత్రం

పునర్నిర్మాణానికై విరివిగా విరాళాలివ్వండి

కాంచీపుర పుణ్యక్షేత్రంలో 360 సంవత్సరాలక్రితం నెల్లూరు జిల్లా బలిజవారిచే నిర్మింపబడిన శ్రీ గోనుగుంట గోపాలస్వామి వర ప్రసాదులైన ఏనూరు అంధ్రవారి బలిజ సత్రము నేడు శిథిలావస్థలో వుంది. ఆంధ్రదేశంలోని బలిజలు, తెలగలు, కాపులు యీ ప్రాచీన సుప్రసిద్ధ ధర్మసత్ర పునరుద్ధరణకు విరివిగా విరాళాలిచ్చి తోడ్పడ ప్రార్థన. విరాళాలు యీ క్రింది అడ్రసుకు పంపగోరుతాము.

యం. పి. సీతారామచెట్టి
(నిర్వాహకులు)
ముత్యాలపేట, — అయ్యంపేటపోస్టు,
కాంచీపురం తాలూకా — (చెంగల్పట్టు జిల్లా)

DWARAKA

Stockists:

MAFATLAL GROUP MILLS
WHOLE SALE AND RETAIL CLOTH MERCHANTS
TRUNK ROAD—NELLORE
Telephone: 946.

Latest & Moderate Varieties Available.

Rates fixed by the Government & Mills.

పంచాయతీ ఎన్నికలు

పంచాయతీ ఎన్నికల ప్రచారానికి కావలసిన కరపత్రములు, వోట్ పోస్టర్లు సిద్ధ మాతిలుకు నమూనాలు, మార్కింగు రబ్బరుస్టాంపులు (ముద్రలు) మావద్దతయారుగా వున్నవి.

అర. ణా ప్రింటర్సు

ఆంజనేయస్వామి దేవస్థానం సమీపమున, రాయాజీవీధి - నెల్లూరు.

లారీ వేలం

పి. పి. ఎ. 4383 (1959 పార్గో) లారీ 19-6-70 శనివారం మధ్యాహ్నం 3 గంటలకు మా కార్యాలయంవద్ద బహిరంగముగ వేలం వేయబడును.

నెల్లూరు ఫైనాన్సు కార్పొరేషన్

కస్తూరిదేవినగర్ - నెల్లూరు.

ఫోన్ : 270.

భూమి అమ్మబడును

కోవూరుతాలూకా, సిద్ధిపురం సమీపం కలిగిరిచెరువు కాలువక్రింద పడమటిపాళెం గ్రామం పొలంలో నాకుండుకున్న 5 యకరముల భూమిని అమ్మదలచి యున్నాను. భూమి ఒకేచోటుంగా వున్నది.

యస్. అన్నపూర్ణాదేవి,

జమీన్‌రైతు బిల్డింగ్సు - నెల్లూరు.

కావలెను

అనుభవముగల కుట్టుపనివారు

(1) Coat Makers
(2) Shirt Makers
(3) Pant Makers

కావలెను.

★

సిటీ డ్రస్ హోం

(టైలరింగ్ సెక్షన్)

ఫోన్ : 444

ట్రంకురోడ్డు :: నెల్లూరు.

ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు

వేలం ప్రకటన

★ ★ ★

నెల్లూరు జిల్లా, నెల్లూరు గ్రామ కాపురస్థులు శ్రీ పగడాల నరసింహంగారినుండి రావలసిన ఇన్‌కంటాక్సు బాకీ మరియు వడ్డీ, ఖర్చులు వగైరా వసూలు నిమిత్తం సదరు పగడాల నరసింహంగారి ఆదిగువ షెడ్యూలు స్థిరాస్తిని 30-6-70 తేది పగలు 11-30 గంటలకు నెల్లూరు ఇన్‌కంటాక్సు ఆఫీసువద్ద టాక్సు రికవరీ ఆఫీసర్ శ్రీ పి. సత్యనారాయణమూర్తి గారిచే బహిరంగముగా వేలం వేయబడును.

షెడ్యూలు

నెల్లూరు మునిసిపాలిటీలో 17-వవార్డులో 273 నెంబరుగల (వి. ఆర్. హైస్కూల్ ఎదుట, ట్రంకురోడ్డుకు పడమరవుండు) మిద్దె యిల్లు దానికి హద్దులు:

తూర్పు : ట్రంకురోడ్డు.
పడమర : రోడ్డు.
ఉత్తరం : ఇంటి గోడ
దక్షిణం : పద్మం రాధాకృష్ణయ్యకొట్టు

పి. ఎస్. మూర్తి,

టాక్సు రికవరి ఆఫీసరు, విజయవాడ.

మకాం : నెల్లూరు - 26-5-70

బెన్నీ
శంఖు
మౌలానా
కంపెనీల లుంగీలు
మావద్ద సదా లభించును

మోడరన్ స్టోర్సు

ట్రంకురోడ్డు - నెల్లూరు

ALWAYS USE "TANTEX" BANIANS

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా, దేవరాయపల్లె సుబ్బయ్య చెండవభార్య, చెంచమ్మ అను ఆమె నాకు మారుతల్లియైయున్నది. ఆమె మతిస్థిమితములేనిదగుటచే, మా స్థిరచరాస్తులలో ఏ భాగములనైనను, ఎవరైననూ, నాకెరుకలేక ఆమెచేత వ్రాయించుకున్నచో అది మోసముగా పరిగణింపబడుననియు, హక్కు భుక్తములు పొందలేరనియు, తెలియజేయుచున్నది.

దేవరాయపల్లె పెంచలయ్య

చెర్లోయడవల్లిగ్రామం- ఆత్మకూరుతాలూకా.

నెల్లూరు జిల్లా జడ్జివారి కోర్టులో

O. P. 36 of 60

1. దొడ్డ వరలక్ష్మమ్మ, 2. భాగ్యలక్ష్మమ్మ 1, 2 మైనర్లయినందున ప్రాపర్టి గార్డియన్ పి. శేషాచలం. —పిటీషనర్లు.

ఈనెంబరులో పిటీషనర్లు తాలూకు పిటీషనర్లకు హక్కు అనుభవములుగల 1. ఆత్మకూరు తాలూకా - ఆత్మకూరు గ్రామంలో మాగాణి య 3-22 టున్నూ 2. నువ్వూరుపాడుగ్రామంలో మాగాణి య 0-67 టు, మెట్ట య 0-95 టున్నూ 3. బట్టెపాడు గ్రామంలో మెట్ట య 35-75 సెంట్లు, పై మూడు ఐటములు లేదా హక్కులను నెల్లూరు బృందావనంలో పి. శేషాచలం (అడ్వకేటు)గారి ఆఫీసులో ఉ. 9 గం.లకు తే 28-6-70 ది (ఆదివారం) వేలం వేయబడును. గాన తెలుపడమైనది. వివరములు ఆఫీసులో తెలుసుకోవలసినది.

—పి. శేషాచలం
ప్రాపర్టి గార్డియన్.

గుంటూరు అ॥డి॥ము॥ కోర్టులో

S C 51 of 69 E P. 670 of 69

గుంటుపల్లి వెంకటసుబ్బయ్య —వాది.
మదుకట్ల వెంకయ్య వగైరా—ప్రతివాదులు

వాది తరఫున: ఈ క్రింది వుదహరించిన షెడ్యూలుదాఖలా ప్రతివాదుల తాలూకుస్థిరాస్తిని పైకోర్టువారియెదుటవేలం వేయబడును గనుక పాటపాడుకొనదలచిన వారు 22-6-70 తేది వేలంవేయురోజు పగలు 10 గంటలకు పైకోర్టువారియెదుట హాజరయి పాడుకొనవలయును.

షెడ్యూలు: గుంటూరు డిస్ట్రిక్టు ప్రత్తిపాడు సబు డి॥ లో చేరిన కుర్నూతల గ్రామంలోని ప్రతివాదుల తాలూకు టప్పు అయి వేలంకావలసిన స్థిరాస్తి వివరం: 1. డి. నె 15 (ఎ) గుర్తు య 4-64 టు శేరి మెరక దింజామెట య 2-62 టుకుహద్దులు [తూ] మదమంచి హైమావతమ్మ భూమి [ద] బ్రంధ్లమూడి. పోశమ్మ భూమి [ప] మన్నవ రామయ్య, తిరుపతయ్య భూమి [ఉ] లగడపాటి తిరుపతయ్య వగయిరా భూమి యీ హద్దులలోని య 2-62 టుకు సరియగు హెక్టార్సు 1-06 భూమి వాది కిమ్మతు రూ. 3000 లు, అయినా కిమ్మతు రూ. 3000 లు.

షరా: గుంటూరు సహకార బ్యాంకి వారికి 11-1-57 తేదిన పెట్టిన తాకట్టు బాకీలో చెల్లుబడిపోను మిగతా నిల్వబాకీకి లోబడి వేలంవేయబడును.

--గుంటుపల్లి వెంకటేశ్వరరావు, అడ్వకేటు.

జమీన్ రైతు

శ్రీ సాధారణ జ్యేష్ఠ శుద్ధ అష్టమి 12-6-70

ప్రహసనేదంతం

మనపరిపాలనలో ప్రహసనతుల్యమైన వుదంతాలు పుష్కలంగా లభ్యమవుతున్నవి. మన ప్రభుత్వ యంత్రాంగం రానురాను పెరిగాని దర్పాసువలె ప్రబలిస్తున్నది. ప్రణాళికా మనస్తత్వం, పరిభాష ఎక్కువవుతున్నకొద్దీ మన ప్రభుత్వం చేస్తున్న పనుల్లో అంపశయ్యలతనం, అస్తవ్యస్తత ఎక్కువై కడకు ప్రణాళికా బద్ధత అనేదే మృగ్యమవుతున్నది.

ఇందుకు సరికొత్త ఉదాహరణగా పేర్కొనదగినది- అదిలాబాదు జిల్లా కలెక్టరు కార్యాలయ భవన నిర్మాణకథ. ప్రధాన భవన కట్టడం పూర్తి అయిన ఐదు సంవత్సరాలకుగాని విద్యుదీకరణ జరగలేదట. అది జరిగిన మరో ఐదేళ్ల అనంతరంగాని సానిటరీ సౌకర్యాలు అమర్చలేదట. ప్లానింగ్ యుగమని చెప్పబడుతున్న ఈ రోజుల్లో ఈ విధమైన లోపభూయిష్టమైన ప్లానింగ్‌కు సాదృశ్యాలు కోకొల్లలుగా వున్నవి.

ఈ వుదంతాన్ని సాక్షాత్తు మన వుపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు మొన్న హైదరాబాదులో జరిగిన ఇంజనీర్ల సమావేశంలో పేర్కొన్నారు. ఇట్లాంటివి ఏదో అరగొర జరుగుతున్నవైతే చర్చ అనవసరం. రాష్ట్రస్థాయిలో గాని కేంద్రస్థాయిలోకాని మన ప్రభుత్వం చేస్తున్నపనులు దాదాపుగా ఇట్లనే వుంటుండడం ప్రత్యేకించి బాధాకరమైన అంశంగా పరిగణించవల్సివుంది.

రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు ఏటేటా చేస్తున్న నానావిధ ఖర్చు పద్దులపై పబ్లిక్ అకౌంట్సు కమిటీలన్, ఎస్టిమేట్సు కమిటీలని నానావిధ కమిటీలు ఏటేటా తయారుచేసే నివేదికల్లో ఇట్లాంటి సంఘటనలు పెన్ను మీరిపోతున్నాయేగానీ, తగ్గిపోతున్నవని చెప్పేందుకు వీలులేకుండా పోతున్నది. నివేదికలు పాటికి నివేదికలు పేర్కొంటూ కమిటీలు ఏకరువు పెడుత్నూ, మరోవైపు ఈ ప్రహసనాలు పాటికి ప్రహసనాలు జాస్తిఅవుతున్నవి. ప్రభుత్వం తలపెట్టిన ఇండస్ట్రీ కానీయండి, ప్రాజెక్టుకానీండి, లేక అది మరేదైనా కానీండి– ప్లానింగ్‌కు పూర్తి విరుద్ధమైన ఈ ధోరణి ఆచరణలో ఎక్కువైపోతున్నది. లక్షలు, కోట్లు ఖర్చు జరిగిపోయిన పిండ్లు పూండ్లు తర్వాత కూడా ఫలితాలు దక్కకుండా పోతున్నది, దుబారామాత్రం మిగిలిపోతున్నది.

ఏదో ఇండస్ట్రీ అంటారు, ఇదిగో వచ్చేసిందంటారు, విదేశాలనుండి భారీయంత్రాలు కూడా తెచ్చిపెడ్తారు. కట్టడంమాత్రం పేండ్లు పూండ్లయినా నిర్మాణం అవుతూనే వుంటుంది. ఆ యంత్రాలు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తుప్పుబట్టిపోతున్నా పూర్తి కాదు. లేదా కొన్ని సందర్భాల్లో వట్టి కట్టడంమాత్రం పూర్తయి అది పగుళ్ళుబారిందాకా యంత్రాలజాడే అపుండదు.

ఏదో ప్రాజెక్టుఅంటారు, ఆనకట్టకడ్తారు, నిరుపాలెందుకు కాల్వలుమాత్రం నిర్మాణంకావు; అయినా భూమిని లెవల్ చేసుకునేందుకు బుల్‌డోజర్లు దొరకవు. లేదా ఈ అన్నీ సిద్ధమైతే అసలు ఆనకట్ట నిర్మాణం ఆగిపోయి వుంటుంది. ఫలితం కోట్లు ఖర్చయినా ప్రాజెక్టుక్రింద యాలాలకు పుష్కలంగా అందవల్సిన సిరుశిణవుకు దక్కనిస్థితిలా వృధాగా పోతుంటుంది. ఇలాగా ఒక ప్రణాళిక తర్వాత మరో ప్రణాళిక కాగితాలమీద నడిచిపోతూ వుంటుంది, గుడ్డెద్దు చేలో బడ్డ చందంగా.

ఇక భవన కట్టడాల సంగతికొచ్చినా ఈ ప్రహసన తతంగాలు కోకొల్లలు. భవన కట్టడం బాధ్యత ఒక శాఖదైతే, విద్యుచ్ఛక్తి సరఫరాబాధ్యత మరోశాఖది, ఇట్లా శాఖోపశాఖల శాఖాచంక్రమణమైతే వుంటుందిగానీ యీ వివిధశాఖల మధ్య ఎక్కడా సమన్వయంగానీ, పొందికగానీ వుండదు.

ఈ దుర్గతి, దుర్గతి మనకు మొదటి పంచవర్షప్రణాళిక ప్రారంభమైననాటినుండీ వస్తున్నదే. ప్రభుత్వంచేసే పనుల్లో యీ ధోరణి యథావిధిగా సాగుతూనేవున్నది. నాలుగో పంచవర్ష ప్రణాళికలో అడుగిడినా ఈ పరిస్థితుల్లో చెప్పుకోతగిన మార్పులేదు, సంస్కరణ జరగలేదు. ముందు ఇది జరగందే మన ప్రణాళికలకు అర్థమేలేకుండా పోతుంది.

ఈ వారం విశేషాలు

ఉపఎన్నికలు

మధ్యప్రదేశ్‌లో ఇటీవల ఆరు శాసనసభ స్థానాల్లో జరిగిన ఉపఎన్నికలలో ఐదు స్థానాలు ఇండికేట్ కాంగ్రెస్ గెల్చుకున్నది. ఒక్కసీటు మాత్రమే జనసంఘకు దక్కింది. ఒక పార్లమెంటు స్థానానికి జరిగిన ఉపఎన్నికలలోకూడా ఇందిరమ్మ కాంగ్రెస్ అభ్యర్థి గెల్చాడు. మూడు నియోజకవర్గాల్లో నిల్చిన సిండికేట్ కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లనుకూడా కోల్పోయారు.

ముఖ్యంగా జనసంఘకు గట్టి స్థానాలను కున్న వాటిల్లో జనసంఘ-రాజమాత ఐక్య సంఘటన ఏర్పడికూడా ఘోరంగా ఓడిపోవడం గమనార్హమైన విషయంగానే వుంది.

హర్యానాలో మూడు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉపఎలక్షన్లలో రెండుసీట్లు సిండికేట్ కాంగ్రెస్‌కు, ఒక్కసీటు ఇందిరమ్మ కాంగ్రెస్‌కూ వచ్చాయి.

పంజాబ్ మంత్రులు

అకాలీ-జనసంఘం ఐక్యసంఘటనతో పంజాబ్ ముఖ్యమంత్రి పదవి చెలాయిస్తున్న ప్రకాశ్‌సింగ్ బదల్‌గారు ఏర్పడ్డ మ్మున మొన్న కొత్తగా 16 మంది

—కొరవ 8 వ పేజీలో

నెల్లూరు పారిశ్రామికుల సభ

"స్టెయిన్‌లెస్‌స్టీల్ బదులు అల్యూమినియం తీసుకోండి"

కేంద్రమంత్రి శ్రీ రఘునాథరెడ్డి వచ్చి వచ్చుడల్లా నెల్లూరు పారిశ్రామికుల సభ వొకటి వుండితీరుతుంది. గత వారం మంత్రిగారు నెల్లూరుపెండ్లి కొకదానికొస్తూ తనతోబాటు కేంద్ర లఘుపరిశ్రమల డెవలప్‌మెంట్ కమీషనర్ శ్రీ కె. ఎల్. నంజప్ప వగైరా వున్నతాధికారుల్ని కూడా పిల్చుకొచ్చారు. నెల్లూరు పారిశ్రామికులు సభ పెట్టి తమ గోడు చెప్పుకున్నారు. సమయానికి రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ టి. సి. వెంకన్నకూడా వచ్చి సభకు నిండుదనం తెచ్చారు.

ముఖ్యంగాస్టెయిన్‌లెస్‌స్టీల్‌వాళ్లది పెద్ద అగమైపోయింది. తమిళనాడులో. వాడావు. 200 యూనిట్లకు 'సర్జికల్ పరికరాల' వుత్పత్తి పేరుతో యీ సంవత్సరం యిబ్బడిగా స్టీల్‌కోటాలు యివ్వగా, నెల్లూరువారి కొక్కరికీ యీ సంవత్సరం కోటా అనేదే యివ్వలేదంటూ, మేమూ సర్జికల్ పరికరాలు తయారుచేయగలం, మాకూ కోటాలు యిప్పించండి-అని విజ్ఞప్తిచేసారు మంజు ఇండస్ట్రీస్ శ్రీ డి.వేణుగోపాలరెడ్డి.

మద్రాసువాళ్లకిచ్చారు గాబట్టి మనకూ కోటాలు యిప్పించమని అడుగుదాం అంతేగానీ, సర్జికల్ పరికరాలు తయారు చేస్తామని మోసం చేయడమెందుకు-అన్నారు డాక్టర్ జె. నారాయణయ్యగారు! మోసం అంటారేమిటి? మోసం లేందెక్కడ, అయినా బిజినెస్‌కూ ఫిలాసఫీకి లంగరెక్కడండీ- అని వేణుగోపాలరెడ్డి ప్రతివచనం. ఈ వాద ప్రతివాదమంతాకూడా మంత్రుల సమక్షంలో, మైక్ ముందరే సుమా!

ఇందుకు తన ప్రత్యుత్తరంలో నంజప్ప



నెల్లూరు పారిశ్రామికులతో రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్సు పెట్టిన కేంద్రమంత్రి శ్రీ రఘునాథరెడ్డి

గారు అన్నారు గదా: "నేను నెల్లూరు స్టెయిన్‌లెస్ ఫ్యాక్టరీలని చెప్పబడేవి కొన్ని జూచాను, ఏమిభేదు వాటిల్లో. చాలా బాధపుట్టుకొచ్చింది. ఈ యూనిట్లన్నీ ఎట్లా పుట్టుకొచ్చాయో ఆశ్చర్యంగావుంది. ఈ చరిత్రనంతా ఇప్పుడు తిరగదోడడం మంచిదికాదు. ఇకనైనా ఈ స్టెయిన్‌లెస్ స్టీల్ కోటాపేరుతో భ్రష్టుపట్టించడం వదలి, అల్యూమినియం కోటాలు తీసుకోండి, పాత్రలు చేయండి, పరిమితమైన లాభాలు పొందండి, అదే నిజమైన సోషలిజం"– అన్నారు నంజప్పగారు. ఇది మన స్టెయిన్‌లెస్ స్టీలు కోటావాళ్లకు పొత్తిగా నచ్చినట్లులేదు.

ఇంకొక విషయం చూడండి: కలకత్తా హిందూస్థాన్ స్టీల్ కంపెనీవారి యిట్లా, మద్రాసులో వుంటే వారికిబాంధవుయిట్లా 7 నెల్లనుండి తిరుగుతున్నా జీరాస్టైల్ రాకతన ఫ్యాక్టరీ మూసుకోవల్సివచ్చిందయా మంజూ ఇండస్ట్రీస్ అధిపతి లబోదిబోమన్నారు. ఇందుకు మంత్రి రఘునాథ

—కొరవ 8 వ పేజీలో

కమ్యూనలిజం- జనసంఘంమీదా, ఆర్.ఎస్.ఎస్.మీదా విరుచుపడ్తే హర్షించేదెవరు?

కమ్యూనలిజం, కమ్యూనిజం రెండూ అపాయకరమని గుర్తించక గుడ్డిగా నడిచే ధోరణిని విమర్శిస్తూ, 'జమీన్‌రైతు' (తే 29-5-70 ది) సంపాదకీయంలో ఆ రెండు ఉపద్రవాలను ఎదుర్కోవలసిన అవసరాన్ని వివరంగా, సకారణంగా పేర్కొనడం జరిగింది.

రెండిదారా పోయింది 'జమీన్‌రైతు'. ఒకటి మనకు సరిగా కన్పిస్తున్నదా అని మా సందేహం. కమ్యూనిజం సంగతి కనిపెట్టడానికి ఎంతో చదువు, విమర్శనాశక్తి, ప్రపంచయాత్ర, లోకానుభవం, రాజకీయ విద్యలో ఉన్నతమైన ఉత్తీర్ణత కావలెను. కాని, కమ్యూనలిజం మన ఇంట పుట్టినది, పెరిగినది- దీనిని సక్రమంగా మనం గుర్తించలేని స్థితిలో వున్నామంటే మన స్థితిని ఏమని వర్ణించుకోవలె?

దేశం ఎట్లా పోయినాసరే, తన బృంద శ్రేయమే ముఖ్యమని భావించడం కమ్యూనలిజం. ఈ దేశంలో ఇట్లా చేసినవారెవరు? మన మెరుగమా, మన అనుభవంలేదా? మన స్వరాజ్య సమరంలో ఈ కమ్యూనల్ శక్తులు ఎన్నిసార్లు, ఎన్నివిధాల మనకు అడ్డం తగిలిందీ మనకు జ్ఞాపకం లేదా? దేశం ఆఖరుకు రెండైపోవడానికి వారే గదా కారకులు?

దేశం రెండు పాయలైన తర్వాత కలిగిన అనుభవాన్నిబట్టి మన ప్రభువులు, మహాత్ములు ఏం చేశారు? ఇవి జగద్విదితం కావా?

దేశ విభజనను విరోధించిన మహానుభావుని హితవు మనకు రుచించలేదు. పోనీ, దేశ విభజనకంగీకరించిన పిదప ఉభయ ప్రాంతాలలోని ప్రజల రక్షణకై చేయవలసిన కట్టుదిట్టాలు చేశామా?

నిమిష నిమిషానికీ, హైందవుడై జన్మించడమే మహాపరాధమైనదిరా అనే భావం అల్పసంఖ్యాకులలో కలిగేటట్లు మనం చేశామా, లేదా? శ్రీ ప్రకాశ ఒకసారి హెచ్చరించారు: మైనారిటీలను కాపాడవలసిందే కాని అల్పసంఖ్యాకుల పట్ల అనాదరణ చూపరాదు.

ఇంతచేసి, ఈ వేళ, భారతీయ జన సంఘం మీదా, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం మీదా విరుచుకపడితే ఎవరండీ హర్షించేది?

వారం వారం

దేశ ద్రిమ్మరి

జమాయతే-ఇ-ఇస్లాం, ముస్లింలీగ్, ఇంకా ఆ బాపతు సంస్థల పక్షాలు, కార్యక్రమాలు తెలుస్తూనే వున్నవిగదా, వాటిని గూర్చి పల్లెత్తుమాట అనరేం కారణమేమా అని ప్రశ్నించరా?

ఈ దేశంలో కమ్యూనల్ తత్వం పెరిగిన మాట నిజమే. మహా భయంకరంగా పెరిగింది. పాకిస్తానులో సుమారు ఒక్క హిందువును (నేటికి మాత్రం?) లేక మరొక ముస్లిమేతర సంఘీయుణ్ణి బాధిస్తే, తరిమివేస్తే, హింసిస్తే నిస్సహాయులమై పోయినాము. నేడు మనదేశములోనే, సహనశీలానికి ప్రఖ్యాతిచెందిన అల్పసంఖ్యాకుల వలన ముస్లిములు (ఈ రకంలో మొదటి తప్పు ఎవరిదే కానివ్వండి) బాధపడకుండా, హింసింపబడకుండా, దండింపబడకుండా, కాపాడలేకుండా వున్నాము.

ముస్లిం ప్రాణం పోయినా, హిందూ ప్రాణం పోయినా మన ప్రాణాలన్నీ పోయినట్లే! మనం ప్రతిరోజు సత్యసమాజంలో కాదు, ప్రమాదమైన బర్బర సమాజంలో! బర్బర సమాజమని చరిత్రలో చదువుతామే, ఆ సమాజంలో కూడా ఇంతటి ఘోరాలు జరగవు.

గాంధి పెట్టిన ఈ గడ్డన, అహింసా

—కొరవ 6 వ పేజీలో

ఎక్కువ పంటలు పండించే వెంకటేశం తన గొప్పతనాన్ని చెప్పుకోడు. అంతా పొలం చలవ, గ్రోమోర్ దలవ అంటాడు. వెంకటేశం గ్రోమోర్‌ను ఎంతో మెచ్చుకుంటాడు.

ఎందుకో తెలుసా?
ఏటేటా పైర్లు పండించడం వలన భూమిలో కలిగే పోషక పదార్థాలు తిరిగి భర్తీ చేయకపోతే దిగుబడి తగ్గుతుంది. గ్రోమోర్ ఎరువులు, అమోనియా రూపంలో అందే నత్రజని, అంతా నీటిలో కరిగే ఫాస్ఫరామ్లం, సమానంగా ఎక్కువగా కలిగి వుంటంచేత పైర్లకు పూర్తి పోషణనిస్తాయి. గ్రోమోర్ ఎరువులు వరి, చెరుకు, జొన్న, మిరప—అన్ని పైర్లకు తప్పక వాటి ఎక్కువ పండించండి.



గ్రోమోర్ ఎరువులు గుల్ల గుల్లగా వుంటం వల్ల, చల్లడానికి, మొక్క మొక్కకూ వేయడానికి, గొఱ్ఱుతో వేయడానికి వీలుగా వుంటాయి. గ్రోమోర్ 22-22-11 లోని పొటాషు కూడా నీటిలో పూర్తిగా కరుగుతుంది.

గ్రోమోర్ ఎరువులకయ్యే ప్రతి రూపాయి ఖర్చుకూ కనీసం మూడు రెట్లు లాభం వస్తుంది. ఇకనుంచీ ఎరువు అని అడక్కండి, గ్రోమోర్ అనే అడగండి.
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20-0
గ్రోమోర్ యన్.పి.కె. 22-22-11
గ్రోమోర్ యూరియా 46-0-0
coromandel gromor కోరమాండల్ ఫెర్టిలైజర్స్

పొట్టకిచ్చినా, బట్టకిచ్చినా భూదేవే- పొట్ట నింపరా భూదేవికి
గ్రోమోర్‌తో



చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం చేకూర్చుటలో పెట్టింది పేరు— గ్రోమోర్

గ్రోమోర్ ఎరువుల వ్యాపార వివరములకు సంప్రదించండి:
ప్రధాన పంపిణీదారులు ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్, 66 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

AIYARS-CF-10 Tel

లోకవృత్తం
లోకసంచారి

రష్యాతో మన వాణిజ్య- పారిశ్రామిక సంబంధాలు

ఇతరదేశాలు పాశ్చాత్యనిపుణులు అనేకం కలిసి మన అభివృద్ధికి తోడ్పడవలసిన సంగతి విన్నాం. ఇప్పుడు రష్యా మనతో వాణిజ్య - పారిశ్రామిక సంబంధాన్ని ఏ విధంగా పెంపు చేయదలచుకున్నదీ వింటున్నాం.

Trade, not aid అనగా వ్యాపారం కావలెగాని సహాయంగాదు- అనే శబ్దం అనుభవంద్వారా వెల్వడింది. ఊరకరారు మహాత్ములన్నట్లు, ఏ ఉద్దేశ్యం లేకుండా ఎవరూ సహాయం చేయరు. మనకిప్పుడు అందిన సాయానికి వడ్డీలు కట్టలేక వడ్డీ చెల్లింపు తేదీలను వాయిదావేయవలసిందని అడుగుతున్నాము. వ్యాపారంవల్ల మనకు సంక్రమించే ఆదాయం మనకు నికరంగా వుంటుంది. మన స్వయంశక్తి పెరుగుతుంది.

అందువలన పాశ్చాత్యులతో గాని, ఎర్రటివారితోగాని వ్యాపారం పెంచడమే మనకు శ్రేయస్కరం. పూర్వం మన వాణిజ్యం పరమపరే నడిచేది- తూర్పున అల్పభాగం, ఈ వైపుకు మళ్ళవలసిన అవసరం వుంటుందనికూడా ఎవరం అనుకోలేదు. కాని, పాశ్చాత్య రాజ్యాల విపరీత వైఖరివలన మనం తూర్పుకు మళ్ళడం జరిగింది. ఇందులో ఎన్ని చిక్కులున్నవో ముందుముందుగాని తెలియదు.

ప్రస్తుతానికి మాత్రం మనకొక స్థాయి కుదిరింది. మన వాణిజ్యం పద్ధతిలా నడుస్తున్నది.

ఈ సందర్భంలో ఇటీవల మాస్కోలో మనవారికీ రష్యా ప్రతినిధులకు జరిగిన చర్చలు ప్రాముఖ్యానికివచ్చినవి. ఆ చర్చలలో ఏమైనది?

ఒకటి: మునుపటికంటె ఎక్కువగా, ఎక్కువవేగంలో, ఉభయ దేశాలమధ్య వ్యాపారం నడుస్తుంది. రెండు: పెట్రో-కెమికల్స్, పెట్రోలియం సరుకులు, ఎరువులు తదితర అంశాల ఉత్పత్తిలో రావలసిన చక్కని- సూక్ష్మశక్తిగల యంత్రాలను, పనిలో రావలసిన ప్రజ్ఞను ఇతోధికంగా భారతదేశానికి రష్యా సప్లయి చేస్తుంది; పైనిజెప్పిన వస్తూత్పత్తి పెరగడానికి తోడ్పడుతుంది. ఇక్కడ గమనించవలసిన అంశమేమనగా, ఉక్కు తయారీ యంత్రాలను, ఇతర పరిశ్రమలకు పనికివచ్చే సూక్ష్మశక్తిగల యంత్రాలను, మందుల తయారీ పరికరాలను భారతదేశం పెద్దయెత్తున తయారుచేస్తున్నది. ఇందులో రష్యా తోడ్పడింది.

మూడు: లోగడ చేసిన సాయం ఖర్చుగాక మిగిలితే, దానిని ఇతరత్రా వినియోగించడానికి వీలుకలిగింది. ఇది చాల పెద్ద ఉపకారమని విషయజ్ఞుల భావన.

నాలుగు: సోవియట్ నిపుణులు భారతదేశంవచ్చి పాత, కొత్త సరుకులను ఖరీదు చేసే విధానాలను చెబుతారు. అందువలన రష్యాతో వ్యాపారం మరింత గట్టిపడుతుంది.

అయిదు: పై పరిశీలన ఫలితంగా ఉభయదేశాలమధ్య అయిదేండ్ల ఒప్పందం ఒకటి జరగవచ్చును. దాని ప్రకారంగా ఎగుమతికై ఉత్పాదనలను మనం పెంచుకోక తప్పదు.

—కొరవ 7 వ పేజీలో

పట్టిభద్రుల స్థానం

(మొదటిపేజీ కొరవ)

నెల్లూరు, చిత్తూరుజిల్లాలలోని పట్టభద్రులు ఈ సభలోనే ఎవరో ఒకరిని పరిచయంచేసివుంటుంది.

శ్రీ సి. రంగారెడ్డిగారికి పార్టీ (జన సంఘం) పరంగా ప్రచారం జరుగుతున్నది. కాని గతపర్యాయం వుత్సాహం, విశ్వాసం ఈసారి వారికి పనిచేసేవారిలో కనపడడంలేదు. మేము గతపర్యాయం కూడా చూచినవాళ్ళం కాబట్టి ఈ మాట చెప్పగలుగుతున్నాము. అయితే వీరి ప్రచారము, శ్రద్ధ అత్యాశ్చర్యంగా ఎప్పుడవగా వున్నట్లుంది. గత పర్యాయానికి, ఈసారికి పరిస్థితుల్లో, వాతావరణంలో ఎంతో తేడా వుంది. పోయినసారి ఇన్నివేలమంది ఓటర్లు లేరు; చాల కొద్దిమంది; ఇంత విస్తారంగా చేర్పులంకూడా జరగలేదు. అటీకార, డాక్టరు ఎం. వి. కృష్ణారెడ్డిగారు పోటీ చేశారే కాని, వారూ పట్టుదలగా పని చేసుకోలేదు; వారికి పట్టుదలగా పనిచేసిన వారూలేరు. అందువల్ల రంగారెడ్డిగారికి చెప్పగ్గా ప్రతిమిటన లేకుండా పోయింది; ఆయన విజయం సులభమైంది.

ఈసారి అట్లాకాదు. మొట్టమొదటి సంగతి- గత ఆరేళ్ళలో ఎం. ఎల్. సి. గా శ్రీ రంగారెడ్డి ఏమి చేయలేక పోయాడనే నిరసాభిప్రాయం సర్వత్రావుంది. కానవ మండలి జవళ్లో కూడా చురుగ్గా పాల్గొన లేక పోయాడనే అభిప్రాయమూవుంది. జనసంఘీయుడైనా, మాధవరావుగారి విషయంలో ఈ మాట అనే అవకాశం లేదు. ఎలక్షన్ ప్రచారం కోసమో, లేక వ్యతిరేకతతోనో చేస్తున్న విమర్శ కాదిది; వాస్తవమైన పరిస్థితి. రంగారెడ్డిగారి అభ్యర్థిత్వాన్ని స్వతంత్రపార్టీ, నెల్లూరు సిండికేట్ కాంగ్రెసీయులు బలపరచవచ్చునేమో! కాని ఈ రెండుపార్టీలవాళ్లు సానుభూతిని ప్రదర్శించవచ్చునేమో కాని, రంగారెడ్డిగారికి పని మాత్రం చేయడం లేదు.

జనార్దనరెడ్డిగారి అభ్యర్థిత్వం వుంది. కాంగ్రెస్‌లోని ఒకవర్గం చాల గట్టిగా, తీవ్రంగా ఈయనకు పనిచేస్తున్నది. మంత్రి సంజీవరెడ్డి స్వంత అభ్యర్థిత్వంగా పరిగణించడగింది జనార్దనరెడ్డి అభ్యర్థిత్వం. నెల్లూరు జి. ప. చేర్మాను, సమితి అధ్యక్షులు తమ స్వంత పనిగా చేస్తున్నట్లుంది. చిత్తూరు జిల్లాలోకూడా కాంగ్రెస్‌వాదుల్లో జనార్దనరెడ్డి అభ్యర్థిత్వంపట్ల ఇష్టంకంటే శ్రద్ధవుంది. మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు జనార్దనరెడ్డిని ఆశీర్వదించారు; అర్థికమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి సానుభూతి సహకారాలు జనార్దనరెడ్డికి వున్నాయి.

కాని జనార్దనరెడ్డి కేవలం రాజకీయ వాదులమీద ఆధారపడడంలేదు. రాజకీయ వాదులసహాయం చేద్దైకాదు; స్వతంత్రంగా, పట్టభద్రులైన ఓటర్ల హృదయాలను మార్చగొని గెలవాలనేది ఆయన ఆకాంక్ష. పట్టభద్రుల ప్రతినిధిగా రాజకీయాలకు అతీతంగా ఎన్నికకావాలనేది ఆయన అభిమతం. ఆ వుద్దేశ్యంలోనే ప్రతి ఓటరును కలసుకొంటున్నాడు; ప్రతి ఒక్కరితో స్నేహాన్ని పెంపొందించుకుంటున్నాడు; ప్రతి ఒక్కరికి తన ఆశయాలను, ఆకాంక్షలను వివరిస్తున్నాడు. వివరీతంగా శ్రమపడుతున్నాడు; ఆ వివరణనుండి ఈ వివరణవరకు తిరుగుతున్నాడు. జనార్దనరెడ్డిలోని దైనమిజం, అయన మెనుకవున్న సేవాధ్యాయం - శాసనమండలిద్వారా అయన పట్టభద్రుల సమస్యలపై చిత్తశుద్ధితో కృషి చేయగలడనే విశ్వాసాన్ని ప్రతిఒక్కరిలో కలిగిస్తున్నవి. ఇంతేకాదు, జనార్దనరెడ్డి కృషి కూడా పకడ్బందీగా జరుగుతున్నది. రెండు ఆఫీసులు, ఆఫీసుల్లో నిల్చింది, నిత్యం ఓటర్లను ఫోన్లు ద్వారా పలుకరించడం ఇత్యాది కార్యక్రమం పద్ధతిగా జరుగుతున్నది. జనార్దనరెడ్డి జనవరి 1 తేది తన అభ్యర్థిత్వాన్ని ఎరుకపరుస్తూ పట్టభద్రులకు ప్రాసినఉత్తరం నమ్మంగావుంది. తన సంస్థలు, తన సేవలను సచిత్రకంగా వివరిస్తూ మొన్న పంపిన ఒక కరపత్రం వాస్తవికతతోకూడి, మనసుకు నాటుకునేట్లుంది. ఆ కరపత్రం అఖరులో జనార్దనరెడ్డి ఒకమాటన్నాడు: నేను ఎలక్షన్ మానిపెస్టోలాంటిదేదీ ఇవ్వదలచడంలేదు. ఎలక్షన్ ప్రణాళికలు అర్థరహితమై పోయాయి. ఎలక్షన్ ప్రణాళికల్లో శతాంశమైనా అమలుజరిగితే, మనం నేటి దుస్థితిలో వుండవలసిన అవసరం వుండేదికాదు- అన్నాడు జనార్దనరెడ్డి. "పట్టభద్రులు అర్హుడైన అభ్యర్థిని ఎన్నుకోవడమే కాదు; ఆ ఎన్నుకోబడినవ్యక్తి సేవలను గుర్తించగలవారుకూడా వారేనని నా అభిప్రాయం. అందువల్లే నియోజకవర్గం పెద్దదైనా, శ్రమాధిక్యమైనదైనా ఈ నియోజకవర్గంనుండి పోటీ చేయుటకు నిర్ణయించుకున్నాను" అన్నాడు జనార్దనరెడ్డి.

ఇతరులపైపై ప్రచారాలు, పొగడ్తలు, తెగడ్తలు కావాలకాని; గుణపక్షపాతులైన పట్టభద్రులకు అవన్ని అవసరంలేదు. విద్యావంతులు, విజ్ఞానధనులైన ఈ నియోజకవర్గం ఓటర్ల నిర్ణయం సముచితంగా, వారి అంతస్తుకు తగినట్లుగా వుండగలదనే ఆశిస్తాము.

★ ★ ★

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (పోట సమితి అధ్యక్షుడు) జనార్దనరెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఒకవిజ్ఞప్తి పంపారు. "జనార్దనరెడ్డి వుత్సాహవంతుడైన యువకుడు. కార్యదీక్ష, దక్షత కల్గిన వ్యక్తి. వాకాడు విద్యాసంస్థలకు జీవంపోసిన వ్యక్తి. మంచివక్త. స్నేహపాత్రుడు, కార్యసాధకుడు... జనార్దనరెడ్డిని కౌన్సిల్‌కు పంపి, విద్యావంతుల సమస్యలు పరిష్కరించడానికి ఆయనకొక అవకాశం ప్రసాదించమని పట్టభద్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను" అన్నారు తన ప్రకటనలో శ్రీనివాసులురెడ్డి. శ్రీనివాసులురెడ్డి డబుల్ డిగ్రీహోల్డరనేది (బి. ఎ., బి. ఎల్.) పాఠకులకు తెలుసు.

★ ★ ★

ఉపాధ్యాయుల నియోజకవర్గంలో అభ్యర్థిగా రామకృష్ణయ్య- పాపయ్యగార్ల



ఉపాధ్యాయ నియోజకవర్గంనుండి పోటీచేస్తున్న ఒక అభ్యర్థి, ఆర్. ఎస్. ఆర్. హైస్కూలు హిందీ పండితుడు శ్రీ తోట పాపయ్య

మధ్యనే పోటీ వుండబోతుందేమో తెలియదు.

ఈ ఇద్దరిలో రామకృష్ణయ్యగారు అందరికీ తెలిసినవారు. ఉపాధ్యాయులను రాజకీయాల్లోదించి, వారిని కమ్యూనిస్టులుగా తయారుచేసే దేశసేవకులు వీరు. రామకృష్ణయ్యగారు మామూలు కమ్యూనిస్టు కావని, ప్రముఖకమైన కమ్యూనిస్టని ఒక వదంతి. తోట పాపయ్య నెల్లూరు ఆర్. ఎస్. ఆర్. హైస్కూలులో హిందీ పండితుడు; ఉపాధ్యాయుడుగా, ఉపాధ్యాయస్థానంలో పోటీచేస్తున్న వ్యక్తి. సదాశివరెడ్డిగారి వాదినేషన్ సక్రమమైనదిగా ప్రకటించబడితే, అయనా ఈ స్థానంలో పోటీ చేయుటకు అర్హతగల వ్యక్తి. మీరు ఎవరినైనా ఎన్నుకోండి, అభ్యంతరంలేదు; పవిత్రమైన ఉపాధ్యాయ వ్యవస్థను రాజకీయాలతో కలుషితంచేసే వారిని మాత్రం ఎన్నుకోవద్దని ఉపాధ్యాయ సోదరులకు విజ్ఞప్తి.

జి. టి. 24

బల్క్ హెచ్-9

విత్తనాలవద్దు మా వద్ద దొరకును.

★ ★ ★

మందిపాటి గోపాలరెడ్డి

కాకువల్లి - నెల్లూరు తాలూకా.

శ్రీ వెంకటేశ్వర పబ్లిక్ స్కూలు, హార్సిలీహిల్స్

చిత్తూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

తిరుమల తిరుపతి దేవస్థానములవారిచే నడుపబడుచున్నది.

చిత్తూరుజిల్లా, హార్సిలీహిల్స్‌మీద గం ఎస్. వి. పబ్లిక్ స్కూలు వేసవి సెలవుల అనంతరం 8-6-70 తేదిన తెరువబడును.

ఈ ఎస్. వి. పబ్లిక్ స్కూలు/కెనెడెన్ యల్ ఇంగ్లీషు మీడియం పాఠశాలయందు 1970-71 విద్యాసంవత్సరమునకు III, IV, V తరగతులందు వరుసగా 7, 8, 9 సంవత్సరములు వయస్సుగల బాలుర నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

రిజిస్ట్రేషను ఫీజుతోపాటు రు. 10/లు చెల్లించి దరఖాస్తులు మరియు రిజిస్ట్రేషను ఫారములు, ప్రిన్సిపాల్, ఎస్. వి. పబ్లిక్ స్కూలువారినుండి పొందవచ్చును. దరఖాస్తులు చేరుటకు ఆఖరుతేది 22-6-70.

సీట్లు పరిమితముగా నుండును.

చెక్కులు, ఇంగ్లీషు, తెలుగు మరియు జనరల్ నాలెడ్జియందు తేది 25-6-70 నాడు ఎంట్రెన్సు పరీక్ష స్కూలు ఆవరణలో జరుపబడును.

C V. వెంకటాచలం,
ప్రిన్సిపాలు.

భారత్ త్రీ వే ట్రావెల్స్ - మద్రాసు

నెల్లూరు బ్రాంచి : ప్రారంభోత్సవం 10-6-70 జరిగింది.



ఎడమవైపు మొదటనుండువారు బ్రాంచ్‌యిజరు పి. కన్నస్వామిపిళ్లై; మధ్య రిబ్బను కత్తిరించువారు నెల్లూరు డి. ఆర్. ఓ. శ్రీ పి. యల్. సంజీవరెడ్డి, తర్వాతివారు భోనపర్తి కన్నయ్య.

జపాన్ ఎక్స్‌పో చలో !

ప్రపంచం నలుమూలలనుండి యాత్రికులు జపాన్ ఎక్స్‌పో - 70 ప్రదర్శన తిలకించడానికి సన్నద్ధమవుతున్న చరిత్రాత్మకమైన సమయమిది. వైజ్ఞానిక, వాణిజ్య, పారిశ్రామిక, వినోద, విలాస యాత్రఇది. మీరూ త్వరపడండి. ఈ అపూర్వ అవకాశం జారవిడుచుకోకండి. మొత్తం ట్రాన్స్‌పోర్టు, సైట్ సీయింగ్, పాస్‌పోర్టు ఖర్చులు 7 వేల రూపాయలే!

ఈ యాత్రాసంస్థ : సిలోన్, సింగపూరు, మలయా, బాంకాక్, కౌలాలంపూర్, హాంకాంగ్, జపాన్ EXPO 70 యాత్రకు ఏర్పాట్లుచేయబడుతున్నాయి. జులైలోనే జపాన్‌యాత్ర. త్వరపడండి.

నెల్లూరునుండి మా ప్రథమయాత్ర సిలోనుకు 17-6-70 తేది బయలుదేరును.

మరియు

రామేశ్వరము, తమిళనాడు, కేరళ, మైసూరు, 10 రోజులయాత్ర, 24-6-70 తేది నెల్లూరునుండి వీలయ్యేటట్లు బయలుదేరి : మద్రాసు, బెంగుళూరు, మైసూరు, ఊటి, పళని, గురువాయూరు, తిరువనంతపురం, కన్యాకుమారి రామేశ్వరం, మధుర, తిరుచ్చి, శ్రీరంగం, మొదలగునవి దర్శించి 2-7-70 తేదిన నెల్లూరు చేరును.

బస్సుచార్జి : రు. 81-00 లు. రు. 15-00 లు పంపిన సీటు రిజర్వుచేయబడును.

పూర్తి వివరములకు:

భారత్ త్రీ వే ట్రావెల్స్,

బోధక పెయింట్సు మిద్దెమీద, 10/130 సంతపేట - నెల్లూరు-1.

శ్రీ ధనలక్ష్మి బిల్డింగ్ (రిజిష్టర్డు) 682, సంతపేట, నెల్లూరు అడ్రసులోకూడా సంప్రదించండి.

హెడాఫీసు : 61-A ఉస్మాన్‌రోడ్, త్యాగరాయనగర్, మద్రాసు-17.

నెల్లూరు జిల్లా జాబుల్లో
విమర్శకుడు

నొప్పించామా?

కౌన్సిల్ ఎన్నికకు సంబంధించి గత వారం మా సమీక్ష ఒక మిత్రుని నొప్పించిందట. ఈ విషయం ఆయన అనేకమంది పురప్రముఖులతో వెలిబుచ్చారు - బాధ తోనేసుకోండి. మమ్మలనే అడిగి వుండవచ్చు గదా!

ఆ సమీక్షను మేము మళ్ళీ చదివాము. అంత నొప్పి కలిగించిన విమర్శలు, పరుష మైన వాక్యాలు అందులో ఏమున్నాయో మాకు కనబడలేదు. మాలో ఒక బలహీనత వున్నది. ఏదైనా విషయమొచ్చినపుడు వ్యక్తులుగాకుండ విషయమే కనపడుతుంది. వారు ఎంత స్నేహితులైనా కాని, ఎంత ఆప్తులైనా కాని, ఎంత గౌరవపాత్రులైనా కాని దురుద్దేశ రహితంగా విమర్శలు చొర్లుతుంటాయి. ప్రశంసలు, విమర్శలు వుంటుంటాయి. ఒకరిని విమర్శించినపుడు ఇంకొకరు సంతోషిస్తారు; ఒకరిని ప్రశంసించినపుడు మరొకరు ముఖం ముడు ...రు. మంచిగా వ్రాసినపుడు బాగున్న దంటారు; ఆ బాగున్నదన్న వ్యక్తే విమర్శ ...దు కోపపడతాడు. వ్యక్తులనుబట్టి ..., విషయాన్నిబట్టి వ్రాసినపుడు ... చిక్కేయిది. ప్రజాస్వామ్యంలోవున్న ...చే ఇది. పత్రికా ధర్మాన్ని పాటించ ...నపుడు ఏమొచ్చినా సంతోషంగా ...స్వాగతించాలి... ఒకనాడు దూరవి ...దువదినవారే, ఇంకోనాడు సరిగా ... చేసుకోగలరని సంతృప్తి పడక ...ప్పదు. కుళ్ళుకాంగ్రెస్ నేటి రాజకీయ వాతావరణంలో ముక్కుసూటి వ్యవహారాలకు ... సంలేదు. గుణదోష వివరణకు చోటు లేదు.

ఆ మిత్రుని నొప్పించడం మాత్రం మా వుద్దేశ్యంకాదని స్పష్టం చేస్తున్నాము.

సమితుల సన్నాహాలు

మనజిల్లాలో నిన్న జిలో కావలి, రాపూరు, గూడూరు, ఉదయగిరి, కోట సమితి ప్రాంతాలలోని పంచాయతీలలో ఎన్నికలు జరిగిపోయాయి. ఇక రేపిన్నటి సమితులలో జరుగవలసివుంది. ప్రజల్లో ఉత్సాహం లేదుకాని, పెత్తందార్లలో తీరా ...పెట్టుబడి ... తీవ్రమైన తీవ్రంగా వున్నది. సమితి సింహాసనాలకు ఇవి సోపానాలు కాబట్టి, ఎన్నికలు జరిగేదొట్ల వుద్రేకం వుంటున్నది. ఇట్టి వుద్రేకతేయింటి, హత్యలుకూడా జరుగు తున్నది. పోలీసుస్టేషన్లు కాకాలువేసి, ఎన్నికల బందోబస్తుకు పోలీసు పోవలసిన అవసరం కలుగుతున్నది. దేశాన్ని నాశనం చేయడానికి తప్ప ఎందుకు ఈ ఎన్నికలు?

పంచాయతీ ఎన్నికలు జరిగినచోట్ల, సమితులకు రోట్లు వేయడం ప్రారంభమైంది. ఇది తీవ్రంగానేవుంది. ఆనంవారు, ఆనం వ్యతిరేకుల ప్రయత్నాలు ముమ్మరంగానే వున్నాయి. ఆనంవారిలో మళ్ళీ మూడు వుపశాఖలు.

గూడూరు సమితిని ఈసారి చేదించాలని ఛైర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి గట్టి ముష్టితే జరిపాడు. తమకు 27, తమ ప్రత్యర్థులైన ఎం. ఎల్. ఎ. రామచంద్రా రెడ్డి వర్గానికి 22 వచ్చాయంటాడు ఛైర్మన్. ఛైర్మన్ వ్యతిరేక సమితి అధ్యక్ష అభ్యర్థి శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డి తమకు 34, ఛైర్మన్కు 16 అంటాడు. ఏది సత్యం, ఏదసత్యం, ఓ మహాత్మా! అని ప్రశ్నించాల్సినట్లుగావుంది. మధ్యవర్తులు చెప్పే మాటప్రకారం ఆనం సంజీవరెడ్డి, దుష్యారు జగరామరెడ్డిగారలకు సంబంధించిన ఓట్లు ఫలితాన్ని తేల్చగలవిగా వుంటాయంటున్నారు. ఈ సమితి ఎవరిదైంది యిప్పుడే మనం చెప్పవచ్చు. కాని తమ ప్రదాతలకు విహారంగా వుంటుందని మాటిన దిరుమకవడబోతారు. మాకెందుకు!

రాపూరులో ఎవరొచ్చినా ఆనంవారి మనిషే. పోటీమాత్రం వుంటాదు. అదినారాయణరెడ్డా? వెంకటరత్నంనాయుడా? అనే ఆలోచనలు ఇంకా ఒక కొలిక్కి వచ్చినట్లు లేదు, పరిస్థితులు ఆదిరెడ్డికే అనుకూలమంటారు.

కోట సంగతి చెప్పేదేముంది? అది చంద్రశేఖరరెడ్డిగారిదే!

కావలి, ఉదయగిరులలో హోరాహోరీగానే జరిగినట్లుంది పోరాటం. కావలిలో ఆనంవారి అభ్యర్థి అయ్యపురెడ్డిగారైతే, ప్రత్యర్థిగా శ్రీ కేతిరెడ్డి కోదండరామరెడ్డి గారిని వొప్పించడం జరిగింది. కె. కె. ది బలమైన అభ్యర్థిత్వం. అటు సంజీవరెడ్డి, వెంకటరెడ్డి; ఇటు ఆర్.డి.ఆర్, కొండయ్య, పెళ్ళకూరు వగైరాలు కావలిలో తమతమ శక్తియుక్తులను కేంద్రీకరించి వున్నారు. బలాబలాలు ఒకరి అంచనా 17-14, ఇంకొకరి అంచనా 19-12. స్టేలువున్న పంచాయతీలకు నామినేషన్లు వుండవనే వుద్దేశ్యంతో జరుగుతున్న అంచనాలివి. పంసమాచారం ప్రకారం ఇప్పుడు అయ్యపరెడ్డికే ఒకటిరెండువోట్లు అధికంగావున్నాయని. ప్రత్యర్థులుకూడా పూర్తి విశ్వాసంలో వున్నారు.

ఉదయగిరి పరిస్థితికూడా 'కీలా'అంటున్నారు. మొత్తానికి సమితుల ఫలితాలు ముందుగా చెప్పగలిగేట్లు లేవు.

పి. యు. సి. క్లాసులు

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కాలేజీల్లో ఈ సంవత్సరం (1970-71) పి. యు. సి. తరగతి లేకుంటే విద్యార్థులు దురవస్థలు పాలవుతారని, ఆంధ్ర విశ్వ విద్యాలయంవలె ఇప్పటా పి. యు. సి. క్లాసును నడపడం అవసరమని సిండికేట్ సభ్యుడు శ్రీ జనార్దనరెడ్డి వైస్‌ఛాన్సలర్‌గారికి సూచించడం, వారూ సుముఖత చూపడం జరిగింది. రేపు 22 తేది సిండికేట్ మీటింగులో నిర్ణయం జరుగవచ్చునని తెలుస్తున్నది.

పి. యు. సి. తరగతులు లేకుంటే అక్టోబరు, మార్చిలో పాసైన ఎస్. ఎస్. ఎల్. సి. సప్లిమెంటరీ విద్యార్థులు, పి. యు. సి. ఫెయిలయిన విద్యార్థులు ఇంటర్ రెండవసంవత్సరంలో చేరవలసి వుంటుంది. విద్యార్థులకు అది అన్నివిధాల నష్టదాయకం.

వెంకటేశ్వర విశ్వవిద్యాలయంకూడా పి. యు. సి. తరగతులు అనుమతించగలదనే ఆశిస్తాము.

నక్సలైట్ వార్తలు

★ నెల్లూరు వెంకటరెడ్డి హంతకులు ముగ్గురిలో పులి శ్రీనివాసులు (పార్లపల్లి), ఎస్. రామరాజు (కడపజిల్లా) లను పోలీస్ అరెస్టు చేయగలిగింది. ఇక ఇంకా రమణారెడ్డి వున్నాడు. ఆయనా దొరక్కుండా పోడు.

★ జూన్ 16 తేది దోపిడి చేస్తామని స్టేట్‌బ్యాంక్ నెల్లూరు, కందుకూరు శాఖలకు నగ్జలైట్లనుండి బెదరింపుజాబులొచ్చాయట. పోలీస్ రక్షణ ఏర్పాటైంది.

★ తలుపూరు ప్రాంతంలో కొందరు కొత్తవ్యక్తులు కనపడుతున్నారట. వాళ్ళు నగ్జలైట్లుగా వుండవచ్చునని వూహ. ఆయా గ్రామస్తులు అప్రమత్తంగానే వున్నట్లుంది.

పంచాయతీ ఎన్నికల సందడిలో నగ్జలైట్లనుగూర్చిన ఆలాపన మనకపడినట్లుంది.

నంద్యాల పి. డి. ము. కోర్టులో
S C 232/66 E P 162/69

వర్దంశెట్టి బాలులన్న. -వాది. (డి. హో)
పలుకూరు మద్దులేటి. -ప్రతివాది (జె. డి.)

పై నెంబరు ఇ. పి. లో ప్రతివాది తాలూకు జప్తుకాబడిన స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షమున తే 22-7-70 ది పగలు 11 గంటలనుండి బహిరంగముగా వేలం వేయబడును. కావలసినవారు పాడుకోవచ్చును.

షెడ్యూలు:- కర్నూలు డి. నంద్యాల తాలూకా నూనెపల్లి గ్రామం పొలంలోని స్థిరాస్తి:

స. నంబరు 371-ఎ. లు 0-02 సెంట్లు లేక (8094 చ. మీ.) శిస్తు- 0-12 గలు రాతి దిబ్బ.

హద్దులు: [తూ] దొగ్గరపు సుబ్బయ్య మిట్ట. [ప] రస్తా, [ఉ] అయ్యపురెడ్డి బాలయ్య, అక్కగర్ల కొండయ్యగార్ల ఇండ్లు, [ద] రస్తా. యీ భూమిలో వుండబడిన నంద్యాల మున్సిపల్ 28 వీధిలో పాత నెంబరులేని కొత్త నెం. 448 రు గల 3 గ్రిహాల పెంకుటిల్లు కొరకు.

—పఠాన్ నరసింగరావు, వకీలు.

Special Notice to the Public

TIRUMALA TIRUPATI DEVASTHANAMS
TIRUPATHI

Astabhandanam Mahasamprokshana in Sri Venkateswara Swami Vari Temple for 5 days from 24-6-70 to 28-6-70

The Tirumala Tirupati Devasthanams are undertaking Astabhandana Mahasamprokshana in Sri Venkateswara Swamy Vari Temple, Tirumala for 5 days from 24-6-70 to 28-6-70 on Vedic and traditional lines. During these five days, no Arjitha Utsavams, like Brahmotsavam, Kalyanotsavam, Sahasrakalasabhishekam and other Vahanam festivals will be conducted.

Further there will be NO SARVADARSANAM and other Arjitha sevas i. e., Archana and Thomalaseva on 27-6-70.

This may kindly be noted by all devotees.

M. Chandramouli Reddy, I A S.
Executive Officer

8, 9, 10 తరగతి తప్పిన విద్యార్థులకు మంచిఅవకాశం

ఆంధ్రా మెట్రిక్ మార్చి 1971

ఆంధ్రా మెట్రిక్ పరీక్ష గారుకేయబడుటలో 18 సంవత్సరములు అనుభవము గాంచిన విఖ్యాతమైన

రామకృష్ణా ట్యుటోరియల్ కాలేజి

ఒంగోలు — స్థాపితము: 1952

జూన్ 6 నుండి క్లాసులు ప్రారంభం. (బాలికలకు ప్రత్యేకశాఖ)

ప్రిన్సిపాల్:- కె. వి. నరసింహారావు M A LL. B.

గమనిక:- మార్చి మెట్రిక్ క్లాసుకు సైన్సుగ్రూపులు - ఆర్ట్సు గ్రూపులు కలవు. ప్రిన్సిపాల్ గారు కాలేజిలోనే కాపురముండి పూర్తి పర్యవేక్షణ జరుపుచున్నారు - హాస్టల్ వసతికలదు. ఉత్తమశిక్షణ అత్యుత్తమ క్రమశిక్షణ.

Rules of Admission into
SKR Govt. Arts & Science College,
GUDUR, NELLORE DIST.

The College reopens at 10 A. M. on 6-7-70 and it offers instructions in the following courses.

Two years Intermediate Course
(in Telugu Medium)

1. English.
2. Second Language.

OPTIONALS (Science)

1. Mathematics and Physical Sciences.
2. Physical and Biological Sciences.

HUMANITIES

1. Mathematics, Economics, Logic.
2. Mathematics, Economics, Commerce
3. History, Economics, Civics/Higher Telugu
4. Commerce, Economics, Civics
5. Commerce, Economics, Geography
6. Modern Language, History, Civics
7. Modern Language, Household Arts, Fine Arts.
8. Classical language, History, Civics.
9. Classical language, Household Arts, Fine Arts.
10. History, Civics, Logic
11. Economics, Geography, Civics.
12. History, Geography, Economics.

B A., / B Sc AND B. Com. REVISED

Part I (a) English (b) Telugu or Hindi
Part II B Sc.,
i. Mathematics, Physics and Chemistry.
ii. Botany Zoology and Chemistry

B A.

i. History, Economics and Politics.
ii. ,, ,, and English.
iii. ,, ,, and Advanced Telugu.
iv. ,, ,, and Psychology.
v. ,, ,, and Psychology.

B Com. Commerce subjects

Uneconomic Groups i.e., if the number of applications in Science Groups is 15 and in Arts Group is less than 10 will be started.

Applications and prospectus can be had from the College office by payment of Rs. 0-50 Ps. in person or by money Order or by Chalan into any Government Treasury in Andhra Pradesh under the Head "XXII-Education-E. General-F, Miscellaneous-5. Other items" and accompanied by a self-addressed and stamped envelope of oblong size (23 Cms x 19 Cms). Postal orders will not be accepted.

The last date for receipt of applications is 15th July, 1970 or ten days after the publication of results whichever is later.

Principal,
SKR Govt. Arts & Science College,
Gudur — Nellore Dist.

పంచాయితీ ఎన్నికలకు ఇద్దరు బలి!

చవటపాలెం కొట్లాట: ఒకని హత్య

పంచాయితీ ఎన్నికల సందర్భంగా, కడప, కర్నూలు, గుంటూరు, అనంతపూర్ జిల్లాలలో జరిగిన కొట్లాటలమూలంగా దాదాపు 12 మంది చనిపోగా; నాగరికమైందిగాబట్టి నెల్లూరుజిల్లాలో అట్లాంటి దుస్సంఘటనలేమీ సంభవించలేదనుకుంటున్న సమయంలో చవటపాలెం హత్యోదంతం వెలువడింది.

వెంకటాచలం సమితి ప్రెసిడెంటు శ్రీ దాసరి వెంకటకృష్ణయ్యగారి పంచాయతీ అయిన చవటపాలెంకు సంబంధించిన అర్చి పాలెం ఇండ్లగలో 11 తేదీ మధ్యాహ్నం 1 గంటకు జరిగిన హత్యాది.

అక్కడ సమితి వుపరాజు వెంకు కృష్ణయ్యతో వారి మహిళ మేడికొంత రంగనాయకమ్మ పోటీచేస్తున్నది. తీవ్రమైన పోటీయే. 11 తేది మధ్యాహ్నం ఇరువర్గీయులమధ్య పంచాయతీఎన్నికల వాదోపవాదాలు జరుగుతుండగా తురకా నారయ్య అనే పెద్దమనిషి తగవులు విడదీయబోగా వెంకవర్గంవారు అయినప్పటి బరిశతో పొడవగా అక్కడికక్కడే మరణించాడట. తగవు తీయబోయి తనువు చాలించాడు తురకా నారయ్య. వెంకుకృష్ణయ్య వర్గీయుల్లో తురకా నరసింహులు, తురకా చంద్రయ్య అనువారు గొడ్డలిపోట్లు తగిలి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. హంతకులు పరారీలో వున్నారట. పోలీస్ దర్యాప్తు చేస్తున్నది.

ఇంకో చావు

ఎలక్షన్ ఖివాద పర్షణలో తగిలిన గాయాలతో ఉడగాలి హరిజనుడు పాలెపు పిచ్చయ్య నెల్లూరు పెద్దాస్పత్రిలో మరణించాడట. దీన్ని పంచాయితీ హత్యక్రిందనే పరిగణించవచ్చు. ఈ వగాలి వెంకటాచలం సమితిలోనిదే.

హత్యకాదు–హార్టు ఫెయిల్యూర్

కొటసమితిలోని ఉత్తరవాకలో ఒక గిరిజన సత్యాణ్ణి ఒకవర్గంవారు బాదిపెట్టి హత్యచేశారని ఇంకోవర్గంవారి ఆరోపణ. ఆ గిరిజన సత్యుడు గుండెపోటుతో కోట అస్పత్రిలో అసువులు బాశాడని అవతలి వర్గంవారి మాట. పంచాయితీ పగలు ఎంత ఘోరమైన ఆరోపణలకు దిగజార్చుతున్నాయో చూడండి!

హైకోర్టు "స్టే"లు తొలగించబడ్డాయి

జిల్లాలో 32 పంచాయతీలకు ఎన్నికలు నిలుపుదలచేస్తూ హైకోర్టు 'స్టే'లు ఇచ్చి వున్నవాటిల్లో గంగవరం, చిలమత్తూరు, బిందూరు పంచాయతీలకు 'స్టే'లు తొలగించబడ్డవట. ఇంకా మరికొన్నిటికికూడా 'స్టే'లు తొలగించనున్నారు. బహుశా పిదప సమితి ఎన్నికల్లోగా ఎలక్షన్లు జరుపుతారేమో.

• • •

[illegible]వు 13 తేది అల్లూరు; 15 తేది [illegible], దావులూరు: 17 తేది వింజమూరు, [illegible]రుపేట: 19 తేది కోవూరు, [illegible]బగిరి; 21 తేది వెంకటాచలం, [illegible]పేట సమితుల్లో చేరిన పంచాయతీ ఎన్నికలు పూర్తవుతాయి.

• • •

రాపూరుసమితి గుడిపల్లిలో మాత్రం 7 తేది పోలింగ్ జరుగుతుంటే మధ్యలో పిడో చిన్నఘర్షణ జరిగి ఎలక్షన్ నిలిపి వేయబడింది. ఈ గ్రామంలో మళ్ళీ 23 తేది ఎలక్షన్ జరుగుతుందట.

సమితి ఎన్నికల కార్యక్రమం

పంచాయితీ అధ్యక్షులకు ఎన్నిక నోటీసులు–జూలై 3 తేది; నామినేషన్లదాఖలు 8 తేది; పరిశీలన 9 తేది; సక్రమమైన నామినేషన్ల ప్రకటన 10 తేది; ఉపసంహరణలు 17 తేది; సమితి అధ్యక్ష వుపాధ్యక్షుల ఎన్నిక 18 తేది.

ఆగస్టు 11 తేది జి. ప. అధ్యక్ష వుపాధ్యక్షుల ఎన్నికట.

ఒంగోలు

ఒంగోలు జిల్లాలో సంతమాగులూరు, గిద్దలూరు, ఉలవపాడు, పర్చూరు, వేటపాలెం, కొండపి, వేటపాలెం సమితులకు చెందిన పంచాయతీలకు ఎన్నికలు జరిగి పోయాయి. అక్కడకూడా మిగతా సమితులలో పంచాయతీ ఎన్నికలు 21 తేదితో పూర్తవుతాయి.

ఉలవపాడులో వాతావరణం బత్తుల సుందరరామరెడ్డికి అనుకూలమని ఒక నెల్లూరువార్త. కాదు, ఈసారి రంగరాజు దశ మారవచ్చునని ఒంగోలువర్తమానం. చూద్దాం. కొండపిలో నాయుడుగారి అభ్యర్థికి అనుమానంవుందట.

—

వరిధాన్యము అమ్మకపు ప్రకటన

నెల్లూరుజిల్లా, కావలి తాలూకా చింతలదేవి గవర్నమెంటు పశువుల ఫారమునకు చెందిన ఈక్రింది వరిధాన్యములు కొనుగోలు చేయదలచినవారు 25-6-70 తారీఖు ఉదయం 10 గంటలలోగా టెండర్లు నెల్లూరు జిల్లా కావలి ప్రభుత్వ పశువుల అస్పత్రికి చేర్చవలయును.

(1) మొలగొలుకులు 41 . 500 టన్నులు
(2) ఐ. ఆర్. 8 10 . 000 టన్నులు
(3) కో. 29 (దొంగసంబర్లు)- 10 . 000 టన్నులు

పై నుదహరించిన ధాన్యములలో ఒక రకముగాని లేక అన్నిరకములుగాని కొనదలచినవారు వేరువేరుగా టెండర్లు కోరవచ్చును. టెండరు కోరువారు, గోతము, శేల్బుబాక్సుగాక ప్రతిరకము ధాన్యమునకు నిఖరము ధరకు కోరవలెను. ప్రతిరకము టెండరుకు నగదు రూ. 500/- (అక్షరముల అయిదువందల రూపాయలు) గాని లేక ఎర్నెస్టుమని డిపాజిట్. (Earnest Money Deposit కట్టిన చలాను జతపరచి పంపించవలెను. అట్లు ఎర్నెస్టుమని డిపాజిట్ చలాను జతపరచని టెండర్లు పరిగణింపబడవు. పై ధాన్యములు ప్రభుత్వ పశువులఫారము చింతలదేవి ఆవరణములో ఇలివరి చేయబడును.

25-6-70 తేది ఉదయం 10 గంటలలోగా కావలి ప్రభుత్వ పశువుల అస్పత్రికి చేరిన టెండర్లు గుర్తింపబడవు. ఈ టెండర్లు 25-6-70 తేది ఉదయం 10-30 గంటలకు కావలి ప్రభుత్వ పశువుల అస్పత్రిలో టెండరుదార్లుగాని లేక వారి ఏజంట్ల సమక్షమునగాని తెరువబడును.

ఇందు నిమిత్తమై ఏర్పడిన కమిటీ కారణము తెలుపకయే టెండరు నిరాకరించుటకుగాని ధాన్యమును వేలమునకు పెట్టుటకుగాని సర్వహక్కులు గలవు.

కమిటీ ఆమోదించిన టెండరుదారు ధాన్యము తాలూకు మొత్తపు సొమ్మును 24 గంటలలోగా చెల్లించి 15 రోజుల లోపల ధాన్యమును చింతలదేవి ప్రభుత్వ పశువుల ఫారమునుండి చెలివరి తీసికొనని పక్షమున వారుకట్టిన ఎర్నెస్టుమని డిపాజిట్ ప్రభుత్వపరము చేయబడును.

పై ధాన్యముల నమూనా (Sample) చూడదలచినవారు చింతలదేవి ప్రభుత్వ పశువుల ఫారములోగాని లేక కావలి ప్రభుత్వ పశువుల అనుపత్రిలోగాని జిల్లా పశుగణాభివృద్ధి కాయాధికారి నెల్లూరులోగాని చూడవచ్చును. పూర్తి వివరములకు సూపరింటెండెంటు, ప్రభుత్వ పశువుల ఫారం చింతలదేవివారిని సంప్రదించవచ్చును.

--సి. గాంధీదాస్,
ప్రభుత్వ పశువుల ఫారము,
చింతలదేవి.
కావలితాలూకా - నెల్లూరుజిల్లా.

N. B K. R. SCIENCE & ARTS COLLEGE, VIDYANAGAR
Vakadu - Nellore Dt., (A. P.)

The admissions into First year of Intermediate Class I B. Sc and I B A courses with different combinations will be made from 25—6—70 Details of subjects and groups are furnished in the College prospectus.

The Application forms for admission can be had on payment of Rs 5/— by M. O. or in person from the principal, N. B. K. R. Science & Arts College, Vidyanagar P. O., Gudur Tq., Nellore Dt. (A. P.) Hostel facilities for both boys and girls are available.

The Senior classes function from 8—7—1970

N JANARDANA REDDY,
Correspondent.

In the Court of the District Munsif at Bodhan

O S No 65/1969

The Nizam Sugar Factory Ltd. Shakarnagar, through its Administrative Officer.

—Plaintiff

R. Khaja Reddy & four others

—Defendant(s)

To

Shri (1) M. Krishna Reddy, S/o Venkatrami Reddy, aged about 35 years, Hindu, Cultivation, R/o Tiruwalapur, Bodhan Taluk (D 3)

(2) K. Umamaheswara Rao, S/o. Gopalakrishnaiah aged about 45 years, Hindu, Cultivation, R/o Hegdoli, Bodhan Taluk (D 4)

Please take notice that the above mentioned Plaintiff filed the above suit against you and others for recovery of money on the basis of agreement and pro-note. The said suit stands posted to 17-6-70for your appearance. As you are avoiding to take summons, it is ordered that the notice be served on you by publishing in a paper. If you fail to appear on 17-6-1970 the matter will be decided in your absence.

—G. SUBBARAO, B. A. B. L.
Advocate.

WANTED

Applications are invited from efficient, experienced and qualified Candidates to handle Classes in P. T College, Nellore, for S S L C; Matric; P U C; 7th form and 10th Class in Mathematics (General & Composite) and Science subjects

Apply to the,
Principal, P. T. College
Big Bazaar - Nellore.
Phone No 785

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15–00
6 మాసములకు	రు. 8–00
విడిప్రతి	రు. 0–30

ఇండ్లప్లాటు అమ్మబడును

నెల్లూరు దర్గామిట్టలో ఇండియన్ ఆయిల్ పెట్రోలు బంకు సమీపమున 50 అంకణముల ఖాళీజాగా అమ్మబడును.

డి. మోహననాయుడు
ప్రిన్సిపాలుగారి బంగళావెనుక
పి. సి. నగరు – నెల్లూరు-2

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి. (రహదార్లు భవనములశాఖ) నెల్లూరు డివిజను.

చిట్ టెండరు నోటీసు

(No. 1/70 HD Dated 2-6-70)

1) సీలువేసిన లమ్‌సమ్ కాంట్రాక్టుపద్ధతి టెండర్లు I, II, మరియు III క్లాసు కాంట్రాక్టర్లు అయినవారి వద్దనుండి ఈ దిగువ కనుపరచిన పనులకుగాను, నెల్లూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదార్లు, భవనములశాఖ గారిచేత 15–7–70 ది సాయంకాలము గం॥ 4-00 వరకు తీసుకొనబడును.

2) టెండరు ఫారము పొందుటకు దరఖాస్తు సదరు చలానాతో జతపరచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R & B) వారి ఆఫీసుకు తే 8–7–70 ది లోపల చేరినయెడల అంగీకరించబడును.

3) టెండరు ఫారములు వగైరా ఆఫీసు పనిచేయుకాలములో 9–7–70 నుండి 14–7–70 తేది వరకు అమ్మకపు పన్నుతోసహా టెండరుఫారముయొక్క దిగువ నుదహరించిన ఖరీదు మొత్తమును నెల్లూరు డివిజన్ (R & B) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి వద్దకు "III అదర్ రెమిటెన్సెస్" "III Other remittances) క్రింద చలానాకట్టి సదరు చలానా జతపరచి దరఖాస్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి ఆఫీసుకుపంపిన టెండరుఫారములు పొందవచ్చును.

4) ధరావత్తు సొమ్ము దిగువ కనుపరచిన పనులకుగాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు భవనములశాఖ, నెల్లూరు గారి వద్దకు "రెవిన్యూ డిపాజిట్టు (Revenue Deposit) క్రింద కట్టవలెను. ధరావత్తుసొమ్ము కరెన్సీ నోట్లు, చెక్కులు వడ్డీయిచ్చు భద్రతాపత్రములు మరియు తక్కువ మొత్తము డిపాజిట్టులు వగైరాలు అంగీకరించబడవు.

5) ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటునుండి పొందిన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును టెండరుకు జతపరచవలెను.

6) టెండరు లేక మొత్తము టెండర్లను ఏ కారణము తెలుపకయే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R & B) నిరాకరించుటకు అధికారము కలిగియున్నారు.

నెం.	పని వివరము.	టెండరు ఫారం ఖరీదు.	ప్రథమ ధరావత్తు సొమ్ము.	కాంట్రాక్టు కాల పరిమితి
1.	స్పెషల్ రిపేర్సు క్యారేజివే కి. మీ. 64.37 నుండి 69.18 వరకు ఏర్పేడు, గూడూరు రోడ్డు (మైలు 40/4 నుండి 42/7 వరకు)-	25–75	3750	9 నెలలు
2.	స్పెషల్ రిపేర్సు గూడూరు - దుగరాజపట్నం రోడ్డు కి. మీ 9–65 నుండి 30.57 వరకు (మైలు 6/0 నుండి 19/0 వరకు)-	25–75	2150	9 నెలలు
3.	స్పెషల్ రిపేర్సు కందుకూరు - పామూరు రోడ్డు కి. మీ. 12.87 నుండి 20.9 వరకు (మైలు 8/0 నుండి 13/0 వరకు)-	25–75	1980	6 నెలలు
4.	అర్జంటు రిపేర్సు కావలి- ఉదయగిరి రోడ్డు కి. మీ. 22.4 నుండి 30.4 వరకు (మైలు 14/0 నుండి 19/0 వరకు)-	25–75	1130	3 నెలలు
5.	స్పెషల్ రిపేర్సు అద్దంకి - దర్శి - పొదిలి రోడ్డు కి. మీ. 14.4 నుండి 22.4 వరకు (మైలు 9/0 నుండి 14/0 వరకు)-	25–75	2620	6 నెలలు
6.	స్పెషల్ రిపేర్సు మద్రాసు-కలకత్తారోడ్డు కి. మీ. 226.8 నుండి 240.0 వరకు (మైలు 141/6 నుండి 150/0 వరకు)	25–75	1100	3 నెలలు
7.	సర్ఫేస్ డ్రెస్సింగు దర్శి-కురిచేడు రోడ్డు కి. మీ. 9.6 నుండి 21.6 వరకు (మైలు 6/0 నుండి 13/2 వరకు) సబ్ వర్క్ : సర్ఫేస్ డ్రెస్సింగు దర్శి-కురిచేడు రోడ్డు కి. మీ. 12.8 నుండి 21.6 వరకు (మైలు 8/0 నుండి 13/2 వరకు)-	25–75	770	3 నెలలు

---పి. సీతారామయ్య,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
రహదార్లు భవనములశాఖ, నెల్లూరు.

శివారెడ్డి పద్యాలు

తిరుపతి వెంకన్న హుండీలో చోరి

తలలు బోడిజేసి నిలువు దోపిడించి
కొండకాళ్ళనోళ్ల కొంపదీసి
పిడుకొండలోకు కూడబెట్టిన తప్పు
దొంగలొచ్చి వగరె దోచుకొనిరి!

ప్రజల కళ్లగప్పి పాపానికొడిగట్టి
పేదసాదకొంప పీకసగిరి
కూర్చిపెట్టుకొన్న కోట్లాదివిత్తమ్ము
కత్తికోళ్ల పాలు కట్టకదట.

ప్రజలసొత్తు తింటె పాపమ్ము, దోషమ్ము
దొంగిలిస్తె, దొడ్డదొరలసొత్తు
కొల్లగొడితె తప్పు కోటీశ్వరుల సొత్తు?
తిరుమలేశుసొత్తు తింటెతప్పు?

గునుపాటి రామచంద్రారెడ్డి

గునుపాటి రామచంద్రా!
వినినా నిగలుపు గొప్పవిజయము, లక్షల్
ధనమున్న యీదినాల్లో
మనలేదు కాస్త తొలగలుగలుగకయున్నా.

దేగా రామగోపాలరెడ్డి

రాజకీయ చదరంగంలో తలమార్చి
నావు మెప్పుకే. కేవు 'దేగ'!
కజ్జవాడవైవు క్రొత్త వుద్యోగమ్ము
ముందువెనుక ఎరిసి మొవులాలు.

ఆంధ్ర ముఖ్యమంత్రి

మ ఒకొక్కవైపు, మర్యాద వొకవైపు,
చూపులొక్కవైపు చూడచూడ
ముచ్చటానినారు పచ్చిభోగంపిల్ల
నేర్పు ముఖ్యమంత్రి తీర్పుచూపు!

నిన్నుగొప్పచెయ్యి నికుమించినదిట్ట
ఎవరులేరు రెడ్డియువతరంలో
అవరతమ్మరనువు ఆంధ్రమంత్రాంగంలో
ముఖ్యమంత్రి! నీద మొనటినేను.

హెచ్చరిక

తోలుదీసినిన్ను వ్రేలాడగడతారు
కత్తినుత్తిబంట్లు కమ్యునిష్టు,
అందు హెచ్చరించె అయ్యోర్లి వెదరించె
మండలించె ముఖ్యబంధువొకడు.

క్షాద్రపత్రికోలు, క్షుద్రనా కవితోలు,
ముదిరిపోయినతోలు మురికితోలు
ముతకతోలు నాది ముట్టుకోలేనాడు
రామరేస్ల కాయకనుకకంవు!

పనుల చర్మమైతె పాదరక్షలు గుట్టి
అమ్ముకోని కొంత సొమ్ముజేర్చి
పార్టీకిచ్చవచ్చు పాపిష్టి నరజన్మ
మట్టిపాలు తోలు వట్టితోలు.

వెండి కండలిచ్చె శిబిచక్రవర్తి, ము
న్నా దధీచి కాను అస్థులిచ్చె
పీను చర్మమిచ్చి యనలేని నక్కీర్తి
నందువాడ దీన కుందనేల?

ఆర్. ఎల్. రెడ్డి యాదార్యం

దంటివిద్దె ప్రాణసంరక్షణార్థమ్ము
చేరి అమ్మగార్ల చెంబుకొత్తె
ధర్మమిచ్చె దొడ్డదాత ఆర్. ఎల్. రెడ్డి
కొన్నివేలు యీక క్రొత్తశోభ!

ఇనమడుగు పశువులాసుపత్రి

నువ్వుగాక ఎవరు దువ్వారు! ధర్మా
స్పాలవట్ల ముంగు రాలదోవు
తనులు, తండ్రిపేర కట్టుకుంకింటావు
అమితఖర్చు పశువులాసుపత్రి!

రాదు కలిమిబలిమి, రాదోదు తనవెంట
మంది మార్బలమ్ము బంధుకోటి
పాప్యునాడు పాపపుణ్యాలు యివిరెంటె
వెంటవచ్చు నరుని వెంబడించు.

రావు చంద్రారెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెసుకు అండగా వుంటున్నారు. అప్పు డప్పుడు మేము కాదన్నా, ఆయనమాత్రం విడవకుండా కాంగ్రెసుకు చేస్తూనేవున్నాడు. శాసనసభకు పోయేందుకు పెక్కుమందికి ధనరూపంగా, పలుకుబడిరూపంగా అయ వెంతో సహాయం చేశారు- అన్నారు శ్రీ సంజీవరెడ్డి. ఒకసారి ఏ. సి. రామచంద్రా రెడ్డిని శాసనసభకు కాంగ్రెస్ అభ్యర్థిగా పెట్టచూదారని, కాని రామచంద్రారెడ్డి అసక్తి చూపలేదని శ్రీ సంజీవరెడ్డి చెప్ప దింరారు. కౌన్సిల్‌కు రామచంద్రారెడ్డిని తమ అభ్యర్థిగా నిలపాలనే ఆలోచనలు మేనకూరు గోపాలకృష్ణారెడ్డి వగైరాలలో వుండినవని; ఆయన అభ్యర్థిత్వాన్ని తానే సూచిస్తే బాగుంటుందనిపించిందని, రామ చంద్రారెడ్డిని తానడిగానని, అంగరూ ఏక గ్రీవంగా వుండమంటే అభ్యంతరం లేద న్నాడని, ముఖ్యమంత్రిగారు సంతోషంగా ఆయన అభ్యర్థిత్వాన్ని స్వీకరించారని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. రామచంద్రారెడ్డిగారి అభ్యర్థిత్వానికి ఏ వర్గంలోను వ్యతిరేకత కనపడలేదని, ఏ సమితి అధ్యక్షుణ్ణి అడి గినా సంతోషంగా సహాయపడగలమని చెప్పారని, మనజిల్లాలో ఇది అపూర్వమని, 21 మంది సమితి అధ్యక్షులు సహాయపడ గలమని ముందుకు రావడం గర్వకారణ మని, రామచంద్రారెడ్డిగారి ఈ సర్వప్రియ తకు ఆయన సహృదయతే కారణమని చెప్తూ; తాను సూచించిన రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికకావడం తనకు సంతో షంగా వున్నదన్నారు శ్రీ సంజీవరెడ్డి. సోమశిల విషయంలో గట్టిగా కృషిచేయ వలసిందిగా రామచంద్రారెడ్డిగారిని కోరారు. "మన ఎం. ఎల్. సి. ఎల క్షన్లలో వి. ఆర్. సెలక్షన్ మంచిదని ఏ నోటబట్టినా, ఎక్కడ విన్నా అంటున్నారు. దానికి తగిన విధంగా రామచంద్రారెడ్డి వర్తించుకోగలరని, కృషిలోపం లేకుండా చేయగలరని ఆశిస్తాను" అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

అన్ని ఎన్నికలను పోటీలేకుండా నివా రించవలసిందిగా శ్రీ బాలకృష్ణారెడ్డిచేసిన సూచనను ప్రస్తావించి, శ్రీ సంజీవరెడ్డి, తాను వేయింట తాను తీసేయించ గలిగాను కాబట్టి ఎం. ఎల్. సి. ఎలక్షన్లలో ఏక గ్రీవత సాధ్యమైందని చెప్తూ, చెప్తే వినే వాళ్ళు వున్నప్పుడుగదా ఏకగ్రీవత అన్నారు. "బయటనుంచి మంత్రులు రాకుండ, వేయించిన వారిచేతనే వుపసం హరణ జరగడంవల్ల జిల్లా గౌరవం పెరి గింది, ముఖ్యమంత్రి మన్నన లభించింది" అనే సంతృప్తిని వెలిబుచ్చారు శ్రీ సంజీవరెడ్డి.

శాసనసభ్యులు శ్రీ అన్నదాత మాధవ రావు, శ్రీ నన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారలుకూడా అభినందన ప్రసంగాలు చేశారు.

గునుపాటి రామచంద్రారెడ్డిగారు సన్మా నానికి కృతజ్ఞత చెప్తూ; తన అభ్యర్థిత్వా నికి కారకులైన సంజీవరెడ్డి, చంద్రశేఖర రెడ్డిగారలకు నమస్కారాలు; వుపసంహ రించుకొని ఏకగ్రీవ ఎన్నికకు దోహద మిచ్చిన ఎస్. వి. కృష్ణారెడ్డి, చిరతానూరు సుబ్రహ్మణ్యంగారలకు ధన్యవాదాలు చెప్పారు. ఎం. ఎల్. సి. అయినందుకు అభినందన సూచకంగానో, మొట్టమొదట ప్రసంగానికి హర్షసూచకంగానో, కాబోయే ఎం. ఎల్. సి. శ్రీ జనార్దనరెడ్డి రామ చంద్రారెడ్డికి పూలమాలవేశారు.

శ్రీ ఎల్లపల్లి వెంకటేశ్వర్లు వందన సమర్పణం చేశారు. —మా. వి.

హైదరాబాదు

(మొదటిపేజీ తరువాయి)

కొత్తన్నకాంత మధ్య ఎన్నికల పోటీ జర గడం, తెలుగు ప్రజల దురదృష్టం. మన ప్రజాస్వామిక వ్యవస్థకే గొడ్డలిపెట్టు.

ఇప్పుడు హైదరాబాదులో జరుగుతున్న దదే. మొండాలవారు హత్యమూలంగా, కాంగ్రెస్ అభ్యర్థి విజయావకాశాలు చాలా సన్నగిల్లాయి. ఇంతకు పూర్వం, కాంగ్రెస్ నాయకులునియోజకవర్గమంతా పర్యటించి ఇంటింటికిపోయి వోటర్లనుకలుసుకున్నారు. వారిలో ఆత్మవిశ్వాసం హెచ్చింది. విజయం మనదేననుకున్నారు. కాని ఈ హత్యో దంతంమూలంగా వారిలో నిరాశకలిగింది. జూన్ 14 న పోలింగు జరుగుతుంది. ఈ మూడునాలుగు రోజుల్లో వోటర్ల మన స్సుల్లో మార్పేమైన కలుగుతుందేమో చెప్ప లేము.

నెల్లూరు బజారు

12 తేది ధరలు

మొలగొలుకులు	పుట్టి 1 కి		580-00
కొంగనంబర్లు			500-00
కల్లకేసర్లు			400-00
ఐ. ఆర్. 8			400-00
యాక్సర్లు			350-00
బియ్యం			
మొ.	(74 కి.)		81-00
కొంగనంబర్లు	,,		72-00
ఐ. ఆర్. 8	,,		62-00
కేసర్లు	,,		59-00
ఇతరములు			
సజ్జలు హైబ్రిడ్	పుట్టి		580-00
జొన్నలు	,,		530-00
రాగులు			510-00
ఉలవలు	తూము 1 కి		36-00
పిల్లిపెసలు			85-00
పచ్చపెసలు			57-00
నల్లపెసలు			65-00
మినుములు			65-00
మిరపకాయలు మణుగు			50-00
వేరుశనగ	10 కిలోలు		16-50
(పుట్టి షుమారు రూ 700)			
వేరుశనగ నూనె	10 కి		52-20

Visvodaya College

Venkatagiri Town,

Nellore Dt. A. P.

Visvodaya College, Affiliated to Sri Venkateswara University, offers instruction in Intermediate, B. Com and B. A., Students seeking admission are required to submit to the Principal applications in the prescribed form before 30 6 1970. Applications and prospectus can be had on payment of Rs 5/- by M. O. Hostel facilities are available.

Regard to the opening of P. U. C. further notification may be awaited.

J. V. Narasimha Rao, M. A.
Correspondent

అందరికీ ఆలోచనే!

"పిల్లల చదువులు ఎలా? ఏ కాలేజీ మంచిది?" అని ఏ అగ్నిపరీక్షకైనా నిలబడి నెగ్గగలిగే క్రమశిక్షణ, విజ్ఞానం ముఖ్యం అనే మహోన్నతాశయాలతోనే స్థాపించబడి అనేకమంది విద్యార్థుల అభిమానం చూరగొన్నాం. విజయవంతంగా సాగిస్తూ నాల్గవ సంవత్సరంలో ప్రవేశిస్తున్న

విజయ
ప్యూపుల్సు ట్యుటోరియల్ కాలేజి

వి. ఆర్. కాలేజిదగ్గర – నెల్లూరు.

పి. యు. సి. ఇంటర్మీడియట్; యస్. యస్. యల్. సి. 10-వ తరగతి, 7-వ ఫారము; మెట్రిక్.

ఆలోచిస్తూ, అమూల్యమైన కాలాన్ని వృధాచేయకండి!
ఆత్మవిశ్వాసంతో ముందుకురండి. విజయం పొందండి.
హాస్టలు కలదు.

పునః ప్రారంభం 11-6-70.

శ్రీమతి జె. విజయేశ్వరిరాయ్ బి. యస్‌సి.
ప్రిన్సిపాల్.

శ్రీ జె. ఏడ్వర్డు బి. ఏ. - డైరెక్టరు.

CROMPTON BATTERIES

మోటారుసైకిలు, కార్లు, బస్సులు,
ట్రాక్టర్లకు కావలసిన
క్రాంప్టన్ బ్యాటరీలు
అతి శ్రేష్ఠమైనవి.

డీలర్లు: ది పెన్నార్ ఇండస్ట్రీస్
'ఉషాహౌస్'
347 ట్రంకురోడ్డు, నెల్లూరు.
Phone : 9́4.

వి. బి. యస్. కళాశాల

నిడుబ్రోలు

పునఃప్రారంభము 15-6-1970

ఈ క్రిందివానిలో విద్య గరుపబడును.

1. ఇంటర్మీడియేటు (2 సం॥లు): ఆర్ట్సు మరియు సైన్సు
2. బి. ఎ., బి. యస్‌సి., బి. కాం..

ప్రాస్పెక్టసుతో దరఖాస్తుఫారము రూ 2 లు చెల్లించి కాలేజి ఆఫీసునుండి పొందవచ్చును. పైతరగతులకు పోస్టుద్వారా అప్లి కేషనులు పొందగోరువారు రూ 3॥ మనియార్డరు చేయవలెను.

నిడుబ్రోలు
8-6-70

సెక్రటరీ అండ్ కరెస్పాండెంటు.



వివాహమునకు–ముందు–వెనుక
పోయిన యవ్వనమును తిరుగా పొందండి

మిథ్యాధి వివరమైనను చికిత్సించబడును. పురుషత్వం తగ్గుట ఇంద్రియ బలహీనత, కామ్యులో వ్యర్థత్వం, స్వప్నస్ఖలితం శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం, మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత సంతానం కలుగుట యిటువంటి గుణములు గలవారు త్వరగా రమ్ము నిపుణులైన **డా. సూరజ్ చౌదరిగారిని** సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరీ. 16/112, ట్రంకురోడ్డు-నెల్లూరు
మంగళగిరి రోడ్డు R. T. C. బస్టాండు ఎదుట. గుంటూరు-1.

M. K. R. High School.
Indukurpet, Nellore Dist.

WANTED

One fully qualified experienced Headmaster.

One fully qualified Telugu Pandit.

Applications should reach the correspondent on or before 20-6-70 extending a copy to the Dist. Educational Officer, Nellore

పూలమొక్కల తోట అమ్మకం

క్రోటన్, పామ్స్, ఫెర్న్ వగైరా వివిధ రకాల పూలమొక్కలు మొత్తం 400 పూల కుండీలుదాకా వున్నవి. ఇవన్నీ టోకున అమ్మబడును.

ఎం. ఆర్. బేగ్,

బొంబే టైలర్స్ - రైల్వేరోడ్, కావలి.

మాగాణి భూమి అమ్మబడును

కొప్పూరువారిపాలెం సిద్ధిపురం సమీపం పడమటిపాలెంపాలంలోవున్న నాకొలాకు ఆయుడు ఎకరములు ఒకేచోట మాగాణి భూమి అమ్మబడును.

యస్. అన్నపూర్ణాదేవి

జమీన్‌రైతు బిల్డింగ్సు - నెల్లూరు.

కావలి వాణీ ట్యుటోరియల్ కాలేజి

(స్థాపితం: 1963)

మెట్రిక్, పి. యు. సి, ఇంటరు, 10 వ తరగతి.

1970 మార్చి వెంకటేశ్వర మెట్రిక్ 662/3% పాస్. 1970 మార్చి ఇంగ్లీషు మీడియం మెట్రిక్ 100% పాస్.

అనుభవపూర్వకమైన ఉత్తమ శిక్షణ-అత్యుత్తమ ప్రమశిక్షణ రోజు 8 గంటలు క్లాసులు-రాత్రులందు, పేకువన ప్రిన్సిపాల్ పనుదగాకార్యానివిద్యార్థులనుచదివించుట.

7, 8 తరగతులు చదివినవారు 1 సం॥ లో మెట్రిక్ పాస్.

హాస్టలు, లేబొరేటరీ వసతులు.

ఆర్. సుందరరావు B. A.

ప్రిన్సిపాల్.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

S. C. 525/1970 E. P. 360/1969

నాగులపాటి కోదండరామయ్య. —వాది.

బోగిరెడ్డి సుబ్బారెడ్డి వగయిరాలు—

—ప్రతివాదులు.

గుంటూరు డి॥ బాపట్ల సబు డి॥ లో చేరిన మురుకొండపాడు గ్రామంలో 1-వ ప్రతివాదికి హక్కుభుక్తములు గలిగి జప్తు కాబడి, వేలం కావలసిన స్థిరాస్తి వివరం:

1) నెం 1157 రు పట్టాదాఖలా డి. నెం 548/1 రు. య 1-28 సెంట్లు శేరీ గర్వు మాగాణి భూమిలో 1-వ ప్రతివాదికి సబు స్థిర హక్కుగల య 1-06 సెంట్లు గర్వు మాగాణి– కిమ్మతు: రు 200/-

2) నెం 637 రు పట్టా డి. నెం 558/1 య 4-24 సెం ట్లు లో 1-వ ప్రతివాదికి సమిష్టిన హక్కుగల య 1-06 సెంట్లు శేరీ గర్వు మాగాణి– కిమ్మతు: రు 200/-

వేలం వాయిదా: 22-6-70

—పంగులూరి మాణిక్యారావు.

వాదితరపు వకీలు.



శ్రీ కొలను బ్రహ్మానందరావు

★ ఎన్. టి. రామారావుగారి బర్త్‌డే సంగతులు, ఆరాధనలు!
★ పూనా మ్యూజియంలో పురాతన చిత్రాలు పెట్టడంతోబాటు కొన్నిటికైనా కొత్తప్రింట్లు తీయకూడదా?

ఎన్. టి. ఆర్. బర్త్‌డే!

ఎన్. టి. ఆర్. ఎప్పుడు పుట్టారో చిమిటో చాలాకాలం వరకూ ఎవరూ పట్టించుకోలేదు. ఏదో కొంతమంది అప్తులకు మాత్రం ఆయన జన్మదినం తెలుసు. వారు ఆయనకు శుభాకాంక్షలందచేస్తూ వచ్చారు. కాని 'విచిత్రకుటుంబం' చిత్రం ఆయన జన్మదిన సందర్భంగా క్రిందటిసారి విడుదల చేసేసరికి కొంత సంచలనం కలిగింది. ఈ సంవత్సరంకూడా ఆయన 48 వ జన్మదిన సందర్భంగా ఎన్. టి. ఆర్. నటించిన 'మాయని మమత' విడుదల కావలసింది. కాని ఆ చిత్రం అనుకున్న ప్రకారం పూర్తి కాకపోయేసరికి, ఆ అవకాశాన్ని నిర్మాత వై. వి. రావ్ తీసుకున్నాడు.

'వగసాధిస్తా' చిత్రానికి తొలిసారి క్లాప్ కొట్టింది ఎన్. టి. ఆర్. కాబట్టి ఆ చిత్రాన్ని ఆయన జన్మదిన సందర్భంగా విడుదల చేస్తూ ఆయన ఆశీస్సులు పొందిన చిత్రమని కూడా ప్రకటించారు. ఈ మాత్ర దాగానే పనిచేసిందని కలెక్షన్ రిపోర్టులు చెప్తున్నాయ్! అంతవరకూ క్రిష్ణపై ధ్వజమెత్తిన జనమంతా 'మన గురువు ఆశీర్వదించాడ్రా, పదండి వగసాధిస్తాకు' అన్నారు అభిమానులు! నిజానికి క్రిష్ణ అదృష్టవంతుడు! వై. వి. రావ్ జాతకం బాగుంది!

ఇక మే 28 వ తేదీ ఉదయం జబిల్లా రోడ్‌లో నిర్మాతలు, అభిమానులు కిటకిటలాడిపోయారు. దండలు దండిగా పడ్డాయి. అగినబస్సులు లెక్కలేదు. ఎంతోమంది ఆయనకు అభినందనలు అందించారు. ఆలస్యమైనా పత్రికాముఖంగా నేనూ ఒందిస్తున్నా!

మాధవీ ఆర్ట్స్

'పాండవవనవాసం' లాంటి బ్రహ్మాండమైన చిత్రాన్ని నిర్మించి, తర్వాత కన్నడంలో 'బ్రతుకుతెరువు'ను తీసిన నిర్మాత అంజనేయులు తెలుగులో ఒక చిత్రానికి ప్రసాద్‌స్టుడియోలో ప్రారంభోత్సవం చేశారు. తొలిషెడ్యూల్లో ఎస్. వి. రంగారావు పాల్గొన్నారు. రెండో షెడ్యూలు ఈ నెల 15 వ తేదీనుంచి జరుగుతుంది. 'అర్ధరాత్రి' సాంబశివరావు ఈ చిత్రానికి దర్శకుడు. శోభన్‌బాబు, కాంచన నటిస్తున్నారు.

మాధవీ పిక్చర్స్

ఇది మాధవిలో రెండోభాగం అన్నమాట! వీరు 'బందిపోటు దొంగలు' చిత్రాన్ని నాగేశ్వరరావుతో నిర్మించారు. ఇప్పుడు తాతినేని రామారావు దర్శకత్వాన మరొక చిత్రాన్ని ప్రారంభించారు. హీరో నాగేశ్వరరావుతో క్రిందటినెల కొడైకెనాల్‌లో షూటింగ్ జరుపుకువచ్చారు. మిగతా షూటింగ్ కార్యక్రమం హైదరాబాద్‌లో జరుగుతుంది.

సెల్ఫ్ కంట్రోల్

నిర్మాతల్లో సెల్ఫ్ రేగ్యులేషన్ ఉండాలని ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు సుందర్లాల్ నహతా అన్నారు. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల సంఘాలు ఫెడరేషన్ సభ్యులయితేనే హక్కులు కలుగుతాయని, వారి కష్టసుఖాలు విచారించబడతాయని, అన్నారు. నటీనటులకిచ్చే రెమ్యూనరేషన్ ఎక్కువకాకుండా తగ్గించాలని, దీని పరిశీలనకై నాగిరెడ్డిగారి అధ్యక్షతన ఒక కమిటీని నియమించారు.

ఇదంతాబాగానేవుంది! అయితే పెద్ద నటీనటులకు యిష్టమొచ్చినట్లు డబ్బుయిస్తూ వారి గొంతెమ్మ కోర్కెలను తీర్చేదికూడా యీ పెద్ద నిర్మాతలే! చిన్నవారు ఎటూ వారి జోలికిపోలేరు కూడా! అలాంటి పెద్దలే ఈ సంఘానికి అధ్యక్షులై ఏం సాధిస్తారో తెలీదు. కంచే చేనుమేస్తే...?

ఫిలిం ఆర్కైవ్స్

పురాతనచిత్రాలన్నింటినీప్రభుత్వంవారు సేకరించి పూనాలో దాచిపెట్టారు. వాటిని ఫిలిం సొసైటీలవారు తెప్పించి అప్పుడప్పుడు ప్రదర్శిస్తున్నారు.

ఈమధ్య న్యూ థియేటర్స్‌వారి 'స్ట్రీట్ సింగర్' చిత్రాన్ని మద్రాసు ఫిలిం సొసైటీ వారు ప్రదర్శించారు. ఆ చిత్రాన్ని నేను దాదాపు ముప్పయిరెండేళ్ళక్రిందట చూశా. సైగల్, కన్ననబాల నటించారు. పాటలు హిట్. ఏక్టింగ్‌సుపర్బ్. ఆ నాటి టెక్నిక్ వేరు. ఆ రోజుల్లోనే తయారైన 'అధికారి' చిత్రం యీ నాటికీ ఎవరికీ అర్థంకాదేమోననిపిస్తుంది. బారువా దర్శకత్వంలో తయారైంది అది. అలాగే నితిన్‌బోస్ దర్శకత్వం వహించిన 'ధర్తీకామాత' చిత్రం. ఘనసమస్యకు సంబంధించింది. ఈ చిత్రాలను మ్యూజియమ్‌లో పెట్టకుండా, కొత్త ప్రింట్లు తీయించి మళ్లీ ఫిలింస్ డివిజన్ వారైనా విడుదలచేస్తే, మూడు దశాబ్దాల తరువాతి ప్రజలు ఆ చిత్రాలనుచూచే అవకాశం వుంటుంది. ప్రభుత్వం ఈ విషయమై కొంచెం శ్రద్ధ చూపాలి.

ప్రశ్నోత్తరావళి

పి. నారాయణరెడ్డి — పుత్తేడు

ప్ర: సినిమాపాట హిట్ కావడానికి రచన కారణమా సంగీతం కారణమా?

జ: సంగీతం, సాహిత్యం రెండూ అవసరమే. దీనికన్నా ముఖ్యమైంది- ఆ పాట చిత్రీకరించబడే విధానము, సందర్భమూ చాలా అవసరం.

ప్ర: స్క్రీన్‌ప్లే, స్క్రిప్టు అంటే ఏమిటి? సాధారణంగా దర్శకుడే స్క్రీన్‌ప్లే వ్రాస్తాడు, రచయిత ఎందుకు వ్రాయడు?

> **ప్రశ్నోత్తరాలు**
>
> పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపండి
>
> **కొలను బ్రహ్మానందరావు,**
>
> 7-నాగేశ్వరరావు రోడ్డు,
>
> టి. నగర్, మద్రాసు-17.

జ: దృశ్యాలను షాట్స్‌క్రింద విభజించి తెరమీద చిత్రించేందుకు అనుగుణంగా వ్రాసుకునేవిధానాన్నే స్క్రీన్‌ప్లేఅంటారు. రచయిత సమర్థులైతే రాయగలరు కాని, సాధారణంగా దర్శకులే రాసుకుంటుంటారు.

పి.వి. రత్నం — సౌత్ మోపూరు

ప్ర: హీరోలకు మాదిరిగా హీరోయిన్లకు కూడా అభిమానసంఘాలు వెలసినవా?

జ: మన హీరోయిన్లకు ఫాలోయింగ్ తక్కువ. మనకున్నది వీరపూజ మాత్రమే!

వాసుదేవరావు — కావలి

ప్ర: ధర్మదాతలో విజయపురిరాణిగా నటించినెవరు?

జ: గీతాంజలి.

టి. గోపాల్ — సౌత్ మోపూరు

ప్ర: రామారావు మొదటిచిత్రం ఏది? నూరవచిత్రం? ఇప్పటికెన్ని చిత్రాల్లో నటించాడు?

జ: నయం, 129 వ చిత్రం ఏమిటి అని అడగలేదు. మొదటిది 'మనదేశం'. నూరవది 'గుండమ్మకథ'. ఇప్పటికి 197 అయినవనుకుంటా.

రామగోపాల్ రెడ్డి — సూళ్లూరుపేట

ప్ర: ఎన్టీ ఆర్‌కు పొట్టవుందనీ, ఎ ఎన్ ఆర్‌కు బట్టతలవుందనీ వాళ్లను దీన్ని, వీళ్లను వాళ్ళు అభిమాన సంఘాలు తిట్టుకుంటుంటాయే, ఇది నిజమేనా?

జ: ఇద్దరు చెప్పేదాంట్లోనూ అసత్యంలేదు.

ఖాదర్ హుస్సేన్ — కావలి

ప్ర: మాటల్లో 'దున్నేవాడిదేభూమి' అంటూ చేతల్లో గోడౌన్‌లోని ధాన్యాన్నంతా దాచేసే విధానమేగదా పెత్తందార్ల 'సందేశం'?

జ: ఆ చిత్రాన్ని నేను చూడలేదు. మీరడిగే దాన్నిబట్టిచూస్తే, ఈనాటి వాస్తవిక పరిస్థితుల్ని చిత్రించారేమోననిపిస్తోంది!

ప్ర: చక్రవర్తి చిత్ర వారు సుడిగుండాలు, మరోప్రపంచం వంటి చిత్రాలు తియ్యడంలోవున్న అసలు వుద్దేశ్యమేమిటో?

జ: దేశానికి ఏదో సందేశాన్ని అందించాలని ఆ సంస్థను స్థాపించామన్నారుగాని, ఆ సందేశమేమిటో రెండు చిత్రాల్లోనూ లేదు!

రాజ్ ఆనంద్ — తిమ్మసముద్రం

ప్ర: ధర్మదాత తెలుగు తమిళ చిత్రాల్లో నాగేశ్వరరావు, శివాజీ గణేశన్లలో ఎవరు బాగా రాణించారు?

జ: నిర్మొగమాటంగా చెప్పాలంటే శివాజీ!

ప్ర: కోటీశ్వరుడులో శివాజీ అద్భుతంగా పోషించిన త్రిపాత్రాభినయం తెలుగులో నాగేశ్వరరావు, రామారావు గార్లలో ఎవరు బాగా పోషించగలరంటారు?

జ: అపాత్రకు అన్యాయం జరుగదనే దప్ చేసారు.

ఎం. సుబ్బారావు — నెల్లూరు

ప్ర: మద్రాసులో ఎన్ని స్టుడియోల్లో తెలుగు చిత్రాలు నిర్మింపబడుతున్నాయి? మరి హైదరాబాదులో?

జ: ఒక్క సత్యాస్టుడియోస్ మినహా అన్నింటిలో తెలుగుచిత్రాలు షూటింగ్ జరుగుతూనే వున్నయి. హైదరాబాద్‌లో వున్నది ఒకేఒక స్టుడియో!

వి. కోటీశ్వరరావు — నెల్లూరు

ప్ర: సినిమారంగంలోకానీ సామాన్య జీవితంలోకానీ రాజకీయ విషయాల్లోకానీ ఎన్టీ ఆర్, ఎ ఎన్ ఆర్ లలో ఎవరికి ఎక్కువ పలుకుబడివుంది?

జ: ఇద్దరూ దానికోసమే తాపత్రయపడుతున్నారు. ఇద్దరూ అవసరమైన పనులను సాధించుకుంటూనే వున్నారు.

పి. ఎ. ఆదిశేషగిరిరావు

ప్ర: ఏదైనా వొక సినిమా చూస్తున్నప్పుడు అందులో ఏదైనా విషాద దృశ్యం చూస్తుంటే మన మనసు బాధతో కొట్టుకలాడుతుంది. అది నటన అని తెల్సికూడా మనం అట్లా బాధపడడానికి కారణం?

జ: మీరలా బాధపడ్డారంటే రచయిత, దర్శకుడు-నటీనటులు కృతకృత్యులైనారన్నమాట. తెరమీద జరిగేది కృత్రిమం అని తెలిసికూడా, మీరు అందులో లీనమైపోయారంటే అది ఎంతో వాస్తవికతకు దగ్గరలో వున్నట్లుగా మీరు అంతర్గతంగా అనుభవించివుంటారు.

వారం....వారం

(3 వ పేజీ తరువాయి)

మూర్తి సంచరించి పవిత్రం చేసిన ఈ భూమిపై ఒక ప్రాణికి హాని జరిగిందంటే, అంతకంటె అవమానకరమైన సంగతి మరొకటి ఏమున్నది?

ఇది ఏ కల్చర్! ఎవరు మెచ్చే పద్ధతి? మనమంటే పాక్ ప్రభువులు లెక్క జేయరు. అక్కడి హిందువులను, ఇక్కడి ముస్లిములను మనం కాపాడలేము.

ఇది హేయమైన స్థితి. ఇది తొలగిపోవలెను.

ఇందుకై మన ప్రధానమంత్రి భారతీయ జనసంఘం మీదా, రాష్ట్రీయ స్వయం సేవక సంఘంమీదా విరుచుకపడుతున్నది. రాజకీయాలకోసం ఆమె ఇట్లా చేస్తున్నదని గిట్టనివారు ఆక్షేపిస్తున్నారు.

ఇప్పటి దారుణమైన స్థితిని తొలగించడానికి మనం భారతీయ జనసంఘంమీదా, రా. స్వ. సేవకసంఘంమీదా ఆధారపడగలమా? జాగ్రత్తగా పరిశీలిస్తే, ఆ విధంగా ఆధారపడలేమని తోస్తుంది.

'భారతీయ' బ్రాండ్ బ్రెయిన్-వాషింగ్ (తలకాయ మరమ్మతు) పిరుచేస్తారని అంటారు. రా. స్వ. సేవకసంఘంలో రిక్రూట్ అయ్యేవారిని ఒకసారి పరిశీలించి చూడండి, ఏవిధంగా ఒక మూసలో పోసినట్లు వుల్కుతారో? అది అన్యతిక మైన హైందవ జాతీయవాదం! మనకు కావలసినది హైందవ-పార్శీ-ముస్లిం-జైన-బౌద్ధ-సిఖులందరికీ ఆదరణీయమైన భారతీయ జాతీయవాదం!

ఈ రెండవపక్షణ నిల్చి, పారే ప్రధాన మంత్రి వైర్యాన్ని, నిర్బంతను మేము ప్రశంసిస్తున్నాము. అంతటి ప్రతిపక్షం వుంటేగాని 'భారతీయ' బ్రెయిన్ వాషింగ్ వంటాను తీకొనడం కష్టం.

కాని, ప్రధాని తన సంకల్పాన్నొకి తగిన విధానాన్ని అనుసరించడంలేదు. కమ్యూనల్ తత్వపు మూలాన్ని విడిచి పెట్టి, ఆ తత్వపు ఫలితాన్ని నిర్మూలించడం అసంభవం. ఇది ఆమెగాని, ఆమె అనుచరులుగాని తెలుసుకోవడంలేదు. ఒకా ప్రొరానాడు, అతిక్షీణంగానే, ఆమె మరొక రకమైన బ్రెయిన్ వాషింగ్ వంటాను తీవ్రంగా తీకొనక తప్పదు. ఆ సమయంలో ఆమె వెనుకాడదని మా అభిప్రాయం.

కాని, ఇప్పట్లో, కమ్యూనల్ తత్వాన్ని ఓడించడానికి ఆమె అవలంబించే విధానం వల్ల ఆ తత్వానికి మరింత బలం చేకూరగలదేమోనని మా భీతి.

నెల్లూరు పాత జ్ఞాపకాలు

ఈ శతాబ్దారంభంలో నెల్లూరులో వైద్యులు వైద్య వసతులు

[డాక్టరు డి. వి. సుబ్బారెడ్డిగారు నెల్లూరువారు వైద్యశాస్త్రంలో సుప్రసిద్ధులైన అధ్యాపకులు, సారస్వతప్రియులు, బహుగ్రంథకర్త. యాభైయేళ్లనాటి నెల్లూరువైద్య పరిస్థితులనుగూర్చి, ఇతర సామాజిక విషయాలనుగూర్చి వ్యాసముల రూపంగా వారు వ్రాయనున్నారు. జమీన్‌రైతులో ఆ వ్యాసావళి ధారావాహికంగా వెలువడుతుందని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. సం.]

'విశ్వ వైద్యచరిత్ర' ను భారత విషయ్యులకును, భారతీయ వైద్య ఇతిహాసమును విశేషించి సంస్థలకును పరిచయము చేయుట చరిత్రకారుల, వైద్యపండితుల, ఇతర విజ్ఞానధనుల కర్తవ్యము. పుట్టిన ఊరు, చదువుకొన్న పట్టణము, ఉద్యోగము, నిర్వహించిన ప్రాంతములలో నేను విన్నట్టిగాని, నా అనుభవములోనికివచ్చిన విషయములుగాని గ్రంథస్థము చేయుట భవిష్యత్కాలపు వైద్య చరిత్రకారులకు కొంత ఉపయోగించ వచ్చునను ఆశాభావముతో ఈ వ్యాసములు వ్రాయుచున్నాను. నేను రైతుకుటుంబములో పుట్టి, నెల్లూరులో ఈ శతాబ్ది ఆరంభమున అన్నిమతముల, వర్ణములవారి చెలిమితో బాల్యము గడిపినవాడను. ఈ శతాబ్ది మొదటి పదిసంవత్సరములలో నెల్లూరులోని వైద్యపరిస్థితులగూర్చి ఇప్పుడు వ్రాయ తలచినాను.

సాంప్రదాయిక వైద్యము:

నాటు వైద్యులు, జనతా వైద్యులు.

నాకు ఊహ తెలియునప్పటికి సంపన్న కాపుకుటుంబములోని పసిబిడ్డలకు వైద్యము చేయుచుండినవారు- ఒక ముసలమ్మ మంగలి సుబ్బులక్ష్మమ్మ మందులు ఇచ్చేది. పాలరంగువిభూతి ధరించేది, శాంతమూర్తి, విధవరాలు. ఆమెకు అతి శాంతము, మెత్తని మాటలు, నిరాడంబరము-ముఖ్యలక్షణములు. వంశ పారంపర్యముగ వచ్చిన వైద్యకుటుంబములోనిది. ఆమె కుటుంబీకులు, కొడుకులు సాంప్రదాయ దేశీయ వైద్యవృత్తిలో ఆమెవద్దనే శిక్షణ పొందుచుండిరి.

మండపాలవీధి కలశమహలువద్ద, బజారులో కలియుబోటు, ఒకప్రక్క సందులో ఆమె నివసించెడిది. సామాన్యులు అనేకమంది పసిబిడ్డలను ఆమె ఇంటివద్దకు తెచ్చి, ఆమె సలహాను, మందులను తీసికొనిపోవుచుండిరి. అప్పటికి వచ్చు శిశురోగుల తలిదండ్రులు ఏమి ఇచ్చెడివారో నాకు ఖచ్చితముగా తెలియదు. కాని పావలాలు అర్థరూపాయలు కనబడేవి. సంపన్న రైతు కుటుంబములు నాలుకు కొన్ని వడ్లు, కొంత ధనము ఆమెకు ఇచ్చుచుండిరని నాకు జ్ఞాపకం. ఆమె మా యింటికి రెండుమూడు రోజుల కొకసారివచ్చి కుటుంబములోని స్త్రీల, శిశువుల ఆరోగ్యము విచారించి, వాడివాడి పోవుచుండెడిది. ఆమె పేరు ప్రశస్తి ఆమె ప్రాణమున్నంతకాలము తగ్గలేదు. ఆమెను 'Quack' అని ఎవరు అన్నట్లు నేను వినలేదు.

అదే కాలమున, మరియొక వైద్యుడు, ఒకసమ్మరకాను సామాన్య జనుల లో సాధారణ రోగములకు చికిత్స చేయుచు కొంత పేరు పొందెను. ఆయన పేరు వెంకట్రామయ్య. ఆయన ఊరి పడమటి జంగాలవీధి ప్రాంతములలో నివసించేవారు. ఆయనకు మంచి విగ్రహము వుండేది. తెల్ల పంచకట్టి, తెల్లని జుబ్బాధరించి, తలపైన పెద్దతలగుడ్డ చుట్టి పెట్టుకొని, చేత ఒక కర్ర పట్టుకొని బెట్టుగా నడిచేవాడు. మాటలలోకూడ గంభీరత, బిగువు కన

డా. డి. వి. సుబ్బారెడ్డి

బడేది. ఆయన ఏమి చదువుకున్నాడో ఎవరు అడుగలేదు- తయుపడి కాబోలు. ఎవరో నాటువైద్యునివద్ద కొన్ని మందులు నేర్చినాడని వినికిడి. వైద్యవృత్తిలో పరుబడి బాగానే వుండినట్లు వ్యక్తమగుచుండెడిది.

ఊరికి పడమటగా నుండిన పెన్నానది పొల్లుగట్టు ప్రక్కన, మా అరటితోటలో కాపరిగా ఒక చిటికావైద్యుడు వుండేవాడు. వానిపేరు యేనాది సుబ్బడు. పొట్టిగా, సన్నగావున్న ఆకారంతో ఎండుకట్టెవలె వుండేవాడు. ముసలివాడు. వ్యవసాయము చేయు కూలివారికి, పేదలు, పామరులైన యితర రోగులకు సామాన్య మూలికలు, భస్మాలు, కషాయాలు, బైరాగిచిటికెలు ఉపయోగించేవాడు. సెగవ్యాధికి అతనిచ్చే భస్మము బాగా పనిచేసేది అని అనేకమంది అతనిదగ్గరకు వచ్చేవారట.

పాశ్చాత్య వైద్యము-

వైద్య వసతులు: డాక్టర్లు,

ఆధునిక వైద్యసంస్థలు నెల్లూరులో అంతకుముందు 50 పేండ్లుగా వుండినను, ఈ వైద్యము అప్పుడప్పుడే వ్యాపించుచుండినది. పెద్ద ఆసుపత్రి సూపరింటెండెంటు- సివిల్ సర్జన్ అసలు ఇంగ్లీషు దొర ఐ. ఎమ్. ఎస్. ఉద్యోగి దర్గామిట్టలో ప్రభుత్వ నివేశనము బంగళాలో వుండేవాడు. ఆయన ఒక కోచిబండిలో ఆసుపత్రికివచ్చి, అవశేషణాలుచేసి యితర డాక్టర్లమీద అధికారము చలాయించేవాడు. నెల్లూరులో అప్పుడు చాలామంది తెల్లదొరలు జిల్లాస్థాయిలో ప్రభుత్వోద్యోగులుగా వుండేవారు. వారికి ఒక ప్రత్యేక క్లబ్బు వుండేది. వారికి, వారి కుటుంబముల రక్షణకు, చికిత్సకు ఈ పెద్ద డాక్టరు నిర్ణయింపబడి యుండిరి. తక్కిన వారి ఆరోగ్య రక్షణ వారి బాధ్యతకాదు. సివిల్ అసిస్టెంటు సర్జను ఆంగ్లోయిండియనో లేదా దాక్షిణాత్యుడైన చిన్నదొర. జనులకు అందుబాటులో వుండేవాడుకాదు. ప్రభుత్వ

—కొరవ 8 వ పేజీలో

లోకవృత్తం

(3 వ పేజీకొరవ)

ఇందులో ఒక పేచీ రావచ్చునని కొందరు విమర్శకుల అభిప్రాయం. మన ఎగుమతులకు మార్కెట్లు ఫలానివిఅని స్థిరపడిపోతే, ఇతర మార్కెట్లవల్ల వచ్చే సదుపాయాన్ని మనం పొందలేము.

52 కోట్ల రూపాయల వాణిజ్యం ఎగుమతులలో 1967-70 లో అధికమైనది. దానిలో 34 కోట్ల వాణిజ్యం ఎర్రటి సీమలతో జరిగింది. అందులో రష్యాభాగం 22 కోట్ల రూపాయలు.

ఇంత జరిగినా మన ఎగుమతులలో మొత్తం పెరుగుదల రేటు నాలుగు శాతం. పైనిచెప్పిన అదనపు వాణిజ్యం తూర్పునుండి రాకపోతే, ఈ పాటి పెరుగుదల జరిగేదికాదా? అనేది ప్రశ్న.

మొత్తంమీద తూర్పు - పడమరలరెంటితో మన వాణిజ్యం పెరగడం హర్షదాయకమని అందరు అంగీకరించినా, తూర్పుకు పెరిగే వ్యాపారంవల్ల మనకేమంత లాభసాటి బేరంకాదని సాంప్రదాయికుల వాదం.

మనదేశంలో పత్రికలన్నీ- వాణిజ్య ప్రపంచంలో- ఆ సాంప్రదాయికులు నడిపేవి. సోషలిజం అని కేకలు వేయడమేగాని, స్వతంత్రంగా ఆలోచించి మన ప్రజా సామ్యవ్యవస్థా- శ్రామికుని, కర్షకుని దృష్ట్యా, మధ్యతరగతి జనాభాదృష్ట్యా- సంఘటనలను విమర్శించి మనకు తెల్పే పత్రికలులేవు. రెండున్నది- వారపత్రికలు- కాని ఒకటి ఎర్రటి అభిమాని, మరొకటి ప్రగతిపూర్వకమైన విమర్శను స్వతంత్ర బుద్ధితో చేసినా దాని ప్రభావం రంగంపై పడేటప్పటికి చాల ఆలస్యమైపోతుంది.

పెద్దపెద్ద కబుర్లుచెప్పే కాంగ్రెస్ నాయకులెందరికి ఎకనమిక్స్ ఓనమాలు వచ్చును? శ్రీమన్నారాయణ పుణ్యమాఅని ఢిల్లీకు చాలకాలం క్రితం ఒకరి వ్యాపించింది. ఇప్పుడది ఢిల్లీకల్లో ఎటు పోయిందో?

చదువుసంధ్యలు, విజ్ఞానం లేనివారి సోషలిజం ఇట్లాగే వుంటుంది. కృష్ణమాచారి వీరి నిపుణులలో మహాగ్రగణ్యుడు. చంద్రశేఖర్ ఆలోచనను వర్ణించిన విధం ఎరుగుదురుగదా!

మనం ఎకనమిక్స్ - ఆర్థిక వ్యవహారాలలో అజ్ఞానతిమిరంలో వున్నాము. ఇందులోనుంచి సోషలిస్టుద్యమం సరిగా వస్తుందా?

సోషలిజంకంటె ప్రజాకోటికి సుకరమైన మార్గంలేదని మా మతం. మా అదరాభిమానాలు అన్నీ అటువైపే. కాని, పాశ్చాత్యులతో, ఎర్రటివారితో మనం సంప్రదించేటప్పుడు, దాని ప్రభావాన్ని సోషలిస్టు విమర్శనాత్మకమైన వెలుగులో గమనించే భాగ్యం మనకు లేనందుకు చింతిస్తున్నాము.

వీరైనా, వారైనా మనలను బుట్టలో వేసుకున్నామని చంకలెగరేసినా, మనం చేయగలిగిందేమిలేదు. ఈ స్థితి మనకు శ్రేయస్కరంకాదు. వృద్ధికివచ్చేమార్గం ఇదికాదు. సరియైన విమర్శనాత్మక, విజ్ఞానయుతమైన దృష్టితో ప్రచారం ఇంతటనైనా ఆరంభించండి.

పంచాంగం

జ్యేష్ఠమాసము

జూన్ 5 తేది మొదలు జూలై 3తేది వరకు.

మృగశిరకార్తె

జూన్ 8 తేది ఉదయం 9-08 గంటల మొదలు 22 తేది ఉదయం 9-38 గంటల వరకు మృగశిరకార్తె.పూర్ణజలఖండవృష్టి.

జూన్‌నెల తిథులు

13	శని	నవమి	రా 7-30 గం.
14	ఆది	దశమి	రా 8-30 గం.
15	సోమ	ఏకాదశి	రా 9-06 గం.
16	మంగళ	ద్వాదశి	రా 9-14 గం.
17	బుధ	త్రయోదశి	రా 8-50 గం.
18	గురు	చతుర్దశి	రా 7-57 గం.
19	శుక్ర	పూర్ణిమ	రా 6-37 గం.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

పబ్లిక్ నోటీస్

* * *

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుడమేమనగా- లోగా 19-6-69 తేది నెల్లూరు అవుకా కాపురస్థుడు వగదాల నరసింహం గారుకు నెల్లూరు ప్రథమ కోర్టులో వి. ఆర్. పై హక్కు సదరు శ్రేణిలో డో నెం. 17/272 యింటిని నేను రు. 19000/- లకు రిజిస్టర్ విక్రయపత్రం ద్వారా కొనుగోలు చేసియుండగా, సదరు యింటిని ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటుకు చెందిన విజయవాడ టాక్సు రికవరి ఆఫీసర్‌గారు బొరబాటుగా చట్టవిరుద్ధముగా వగదాల నరసింహం చెల్లించవలసిన బాకి నావద్దనుండిగాని, సదరు యింటిని వేలము వేయుంచిగాని బాకీ వసూలుచేయవలెనన్న ఉద్దేశ్యముతో ఆయిల్లు వగదాల నరసింహందేసనిచట్టవిరుద్ధములునుమిటంతో 30-6-70 తేది ఇన్‌కంటాక్సు ఆఫీసులో వేలం వేయదలచియున్నారు. సదరు వేలం క్రింది కారణములవల్ల చెల్లనేరదని ఆఫీసరుకు వేలంవేయుటకు హక్కు లేదని యావన్మందికి తెలియజేయడమయినది.

(2) 13-10-1959 తేది సదరు యింటిని నెల్లూరు చిన్న వెంకటచలంశెట్టి కుమారుడు చిన్న వెంకటసుబ్బయ్యగారికి వగదాల నరసింహం రు. 7000/- లకు దూపుడు అడమానంపెట్టి (రిజిష్టర్‌నెం. 2601/59) బాకీనిమిత్తమై అతనిమీద యీనదాత నెల్లూరు సబ్‌కోర్టులో O. S. 3/1968 లో దావావేసి 24-10-68 తేది డిక్రి పొంది వుండగా సదరుయింటిని రు 19000/-లకు నేను కొనుగోలుచేసుకొని రిజిస్టరు విక్రయ పత్రము (1373/69) పొంది విక్రయ ప్రతిఫలములోనుండి రు. 18000/- డిక్రీ బాకీ పూర్తి పరిష్కారంక్రింద చెల్లించి సదరు డిక్రి రద్దుపరిపించి యున్నాను. సదరు యింటి మీద చట్టవిరుద్ధముగాయున్న, చట్టప్రకారము చెల్లనేరని ఎటాచ్‌మెంట్ 26-12-68 తేది టాక్సు రికవరి ఆఫీసర్‌గారు రద్దుచేసియున్నట్లు నా విక్రయానంతరము నాకు తెలియజేయుగా సదరు ఎటాచ్‌మెంటును 22-12-69 తేది రద్దుచేయించియున్నాను. ఈ రద్దు 26-12-68 నుంచి అమలునేయు బడినందున 19-6-69 తేది చేసిన కొనుగోలు చట్టబద్ధమైనందున తిరిగి 30-1-70 ఆఫీసర్‌గారు ఎటాచ్‌మెంట్ చేసి 30-6-70 తేదికి వేలముకు తెచ్చుట చట్టవిరుద్ధము. అక్రమము. చెల్లనేరదు. నా విక్రయము చెల్లనేరదని తాము డిక్లరేటరినూట్ నామీద వేయకుండా ఈ అడ్డంతోవ త్రొక్కినారు. ఇదిగాక వగదాల నరసింహం నెల్లూరు సబ్‌కోర్టులో నెం. 16/69 రు 20-10-69 తేది ఇన్‌సాల్వెన్సి పిటిషన్ దాఖలు చేసియున్నాడు. అదియు పరిష్కారం కాకమునుపే వేలమునకుతెచ్చుటచట్టవిరుద్ధము. కాన 30-6-70 తేది జరుగు వేలములో ఈ సదరు యింటిని యెవరైన కొనుగోలు చేసిన వారికి సదరు యింటిపై ఎలాంటి హక్కులు సంక్రమించవని, వేలం చెల్లనేరదని తెలియజేయడమైనది.

—పి. జి. మునిలక్ష్మమ్మ.

అసలు

"శంఖు మార్కు"

లుంగీలు, చేతిగుడ్డలు;

ధోవతులు

వచ్చియున్నవి.

సిటి డ్రెస్ హౌం

ట్రంకు రోడ్డు

నెల్లూరు

Phone No. 444

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

ఇంటి నివేశ స్థలముల విక్రయం

నెల్లూరుటౌన్ పెద్దహాస్పిటల్, ఇండస్ట్రియల్ ఎస్టేటు సమీపమున కొండాయపాళెంలో చేరిన కొల్లి సుబ్బారెడ్డిగారి తోట అను ప్రదేశములో షుమారు 100 అంకణములు యిండ్లస్థలము ఒకప్లాటు, మరి 50 అంకణములప్లాటు విక్రయించబడును.

కొండాయపాళెం గ్రామంలోచేరిన పట్టా నెం. 48, సర్వే నెం. 407 రులో పై కనుబరచిన ప్లాట్లున్నవి. వివరములకు:

ఆనం బాలిరెడ్డి

తొంబరంవారివీధి - ఫత్తేఖాన్‌పేట.

నెల్లూరు.

నర్సాపురం సబ్‌కోర్టులో

O. S. 59 of 65 E. P. 81 of 68

మండపల్లి విశ్వనాథం వగైరా సాకిన్ రాజమండ్రి —డి. హో.

దారుమూరి అచెయ్య వగైరా సాకిన్ పాలకొల్లు —జె. డి. ఆర్.

ఈ నెంబరు తనఖాడిక్రీబాకీ వగైరాలు రాబట్టుకొనుటకుగాను ఈదిగువ షెడ్యూలు దాఖలా ప్రతివాదులతాలూకు తనఖా ఆస్తి హైకోర్టువారి యెదుట తే 8-7-70 ది వేలం వేయబడునని ఇందుమూలంగా ప్రకటించడమైనది.

తనఖా ఆస్తివివరం:- పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం తా॥ పాలకొల్లు సబుడీలో చేరిన పాలకొల్లుగ్రామం కాలువకు పాలకుల్లు మున్సిపల్ పాతలెక్క ప్రకారం 6 వ వార్డు 437, 438, 439 మూడింటికలిపి క్రొత్తలెక్కప్రకారం 6వ వార్డు నెం323గా చేరినటువంటిన్ని ప్రస్తుతం డోరు నెం. 5-2-33 రు కలిగినటువంటిన్ని అర్థ సంవత్సరమునకు రు. 120-4-0 చెల్లించేది అయిన పెంకుటియింట్కి మండువా భవంతి లోగిలికేకు షెడ్డుస్థలం వగైరాలకు హద్దులు: [తూ] రాజవీధినందు కొంతవరకున్నూ, వీరామల్లయ్యగారిస్థలం, ఇంటిస్థలంకొంత. [ద] వీరామల్లయ్యగారిస్థలం. [ప] పిల్లా పెదఅప్పన్నగారిస్థలంకొంత సందుకొంత. [ఉ] రాజవీధి. ఈ హద్దులమధ్య షుమారు చ. గ. 365 లు గల స్థలమున్నూ యీ స్థలంలోవున్న పెంకుటిమండువా భవంతి లోగిలిన్నీ షెడ్డున్నూ వగైరాలున్నూ నానావిధవంవృక్షములు డిక్రీహోల్డరు వ్యాల్యు: రూ. 6000-00 లు అమీనా వ్యాల్యు: రూ. 7500-00 లు.

—ఎం. కోటినాద్రి ఆచార్యులు వాది అడ్వకేటు.

శ్రీకాకుళం డి॥ ము॥ కోర్టులో

O. S 154 of 69

పిలకా వెంకటనరసింహమూర్తి —వాది

మల్లాది వెంకటకృష్ణశర్మ వగయిరా —ప్రతివాదులు

1. మల్లాది వెంకటకృష్ణశర్మ కి.

పయినెంబరు దావావాది మీ వగైరాలు పయిన దావాషెడ్యూలు దాఖలాస్థలం స్వాధీనం యిప్పించమని మీ వగైరాలు పయిన దాఖలుచేసినందుకు సదరుదావాలో మీకు నోటీసు నిమిత్తం తే 23-6-70 దికి వాయిదావేసినందున అందుకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల పై తేదిన హాజరై తెలియపర్చుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగ తెలియపర్చడమైనది.

—ఎల్లూరి నరసయ్యపంతులు అడ్వకేటు.

నెల్లూరు పూర్వ వైద్యులు

(7వ పేజీ కొరవ)

ద్యోగులకు, రోజా ఇంగ్లీషు చదువుకొన్న అనధికార వర్గములకు ఈ ఉద్యోగి కొంత వైద్యము చేయువారు. ఆసుపత్రిలో సివిల్ వర్గముకు సహాయపడేవారు. ఆయన రేవ వృడు అవరేషనులు చేసేవారు. మూడవ తరగతి డాక్టర్లు, డ్రెసర్లు, వారిలో డాక్టర్ సుబ్బారాయుడుగారు నెల్లూరులోని వైద్యశాలలో చదివి, నెల్లూరు మునిసిపల్ ఆసుపత్రిలో 'డ్రెస్సరు' గా వ్యవహరించి వైద్యసహాయము చేయుటకు గౌరవాభిమానములు పొందినుండిరి.

ఆసుపత్రి [illegible] మాత్రమే నడిచేవారు. అందులో చాలా వరకు మగవారు. ఆసుపత్రి వార్డులలో చుట్టుపక్కలనుండి వచ్చిన రోగులు, డిస్క్ చేసేవారు మాత్రము వుండేవారు. తీవ్ర వ్యాధులు, ఉగ్రవ్యాధులు కలవారును, కష్టమైనదిగా శస్త్రచికిత్స పొందవలసిన వారును మాత్రమే ఆసుపత్రిలో మంచము లను ఆక్రమించుకొని వుండేవారు.

[illegible]

ఆయుర్వేద వైద్యము:

[illegible]

వైద్యశాలలు, ఇదరు ఆయుర్వేదవైద్య పాఠశాల స్థాపించబడినవని చెప్పవలెను.

[illegible]

(సశేషం)

నెల్లూరు పారిశ్రామికులు

(2పేజీ కొరవ)

[illegible]

* * *

[illegible]

మైదానంలో శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎస్. కె. వో. లకు ఇండ్లస్థలాల పట్టాలు పంచారు మంత్రి శ్రీ రఘునాథరెడ్డిగారు. ఈ వేదికమీదనే - దొంగలువర్త అన్నెక్షకు కుర్చీలు మెరిగి నట్లుగా గత సంవత్సరమెన్నడో జిల్లాలోని తుపాను బాధితులకు సహాయంగా ఇవ్వబడు పేదలకు లక్షరూపాయల గడ్డల సంపకమన్నారు. అందులో భాగంగా మంత్రిగారు లాంఛనంగా కొందరకు గడ్డలు పంచారు. అటర్లో శ్రీ రఘునాథరెడ్డి సోషలిజంపై ఆంగ్లంలో చేసిన సైద్ధాంతికోపన్యాసాన్ని శ్రీ సుందరాచారి ఆంధ్రంలోకి అనువదించారు. —మా ప్ర. వి.

ఈవారం విశేషాలు

(2వ పేజీ కొరవ)

మంత్రులన్ని చేసుకున్నారు. అసంతృప్తి పాలైన చోట హరిజన అసారి సభ్యుడు కొందర్ని కూడగట్టుకుని ప్రతిపక్షంలోకి జారబడాలని చూస్తున్నాడు. ఒక కొత్త మంత్రి ప్రమాణస్వీకారం చేయకుండానే ఒదులుకోవాల్సివచ్చింది.

ఇప్పుడు పంజాబ్ మంత్రుల సంఖ్య 25 కు పెరిగింది. [illegible] మరో నలుగురు పార్లమెంటరీ సెక్రటరీలనుకూడా నియమించుకున్నారు. ఉండేది 7 మంది జనసంఘీయులైతే అందులో నలుగురు మంత్రులు, ఇంకోకాయన డిప్యూటీస్పీకరు! పాపం ఆ మిగతా ఇద్దరుమాత్రం ఏం పాపం చేసినట్లు? మొత్తం అసెంబ్లీ సభ్యుల సంఖ్య 104, ప్రభుత్వపక్షీయులు 57మంది. అయినా ఇంతమంది మంత్రులా? ఎంత బరి తెగించిపోతున్నది మన ప్రజాస్వామ్యం!

అమలాపురం డి. ము. కోర్టులో

S. C. 916/69.

వాది: జయంతి సూర్యనారాయణమూర్తి

ప్రతివాది: సయ్యపరాజు సూర్యనారాయణరాజు సా॥ లంకలకోడేరు.

పైదావా ప్రతివాదికి సమను నిమిత్తం 4-7-70 తేదీకి వాయిదా అయివున్నది. ఆ తేదీ ఉదయం 11 గంటలకు ప్రతివాది పై కోర్టువారిసముఖు హాజరుఅయి సమాధానం చెప్పుకోనియెడల ఎక్స్ పార్టీ నిర్ణయించబడును.

జయంతి సత్యనారాయణమూర్తి,
వాది అడ్వకేట్.

అడ్మిషన్లు 20-6-70 నుండి

గాంధీ మెమోరియల్ బోర్డింగ్‌హోం
కాకొల్లువారిపల్లె పోస్టు (రామాపురం)
స్థాపితము : 1953
బాలికలకు ప్రత్యేక హాస్టలు
వసతులుకలవు.

కావలెను.

బాలికల హాస్టలు నిర్వహణకు అనుభవం గల ఒక సెకండరీ గ్రేడు ఉపాధ్యాయిని కావలెను. వివరములకు.

కరస్పాండెంటు,
గాంధీ మెమోరియల్ బోర్డింగు హోం,
కాకొల్లువారిపల్లె పోస్టు,
ఉదయగిరి తాలూకా, నెల్లూరు జిల్లా.

ఇల్లు అమ్మబడును

షుమారు 10 అంకణముల కాళీస్థలములో కట్టబడిన 12 అంకణముల డాబా; కొళాయి; బావి వసతులు కలిగినవి. రాంజీ హోటలుకు పడమర వీధిలో ఆకుల యిల్లు.

ముప్పిరాల ఆదిశేషయ్య,
247, బృందావనం, నెల్లూరు.

Notice - Election

Final electoral roll of the V. R. College & High School Old Boys Constituency is published on 11—6—70 at the Office of the V. R College. Four members are to be elected from the said constituency to the V. R. College & High School Committee. Nomination papers therefor by the intending candidates are to be presented between 8 and 11 A. M. on 19—6—70 at the Election Office in the premises of the V. R. College. Scrutiny of nomination papers will be taken up at 8 A. M. on 20—6—70 at the same place. Counting of votes in the event of a poll will commence at 11-30 A. M. on 11—7—70 at the same place. Nomination papers are to be filed as required by the Election byelaws. Election byelaws and Voter's lists are available at the Election Office for perusal and sale between 8 A. M. and 11 A. M. on working days.

M. A. SESHA REDDY,
Election Authority.

The Election to the Rayalaseema East Graduates constituency

Dr C. V. L. NARAYAN'S APPEAL.



Dear Voters,

This is my appeal to you to give me your first vote on the basis of your appreciation of my candidature and not to excuse me this privilege because I have not met and requested you earlier, for this is purely a matter of want of both funds and resources at the time. Besides the List does not give your proper addresses in a large number of cases. Basically I believe in establishing mutuality of public concern that will increase enthusiasm for public work.

For your information, after enrolling myself as an advocate, I went abroad, took my Doctrate in political science with distinction by publishing a thesis entitled "The analysis of the principles and system of inter-national trusteeship in the United Nations Charter" while in U. K. and Europe I took an active part in the student conferences held under the auspices of the World University Service and in the work of the India League. On behalf of the World University Service I lectured in the USA in over 16 states on Asiatic problems to raise funds for needy students and their development. While in Delhi practicing in the Supreme Court, I served on the executive of the Indian Council of World Affairs, was Adviser on coordination of social welfare agencies of the Bharat Sewak Samaj, was founder member Hony Executive Secretary of the Indian Society of International Law and in 1957 visited the USSR and studied for myself the political, social, economic, and educational institutions. Since 1964 I have been devoting my time and energies to constructive political, and social work advocating a sane approach to social and political problems and giving free legal advice to the poor and needy.

I am not in any manner connected with any institution that receives grants from government or any other Sources and therefore no private interests restrain me from voicing correct opinions or from acting as your representative truly unbased by private or political interests. I intend devoting my time and energies to the development of education at all levels and for the enhancement of the dignity of all our fellowmen. May I request you once again to excuse me, if by chance I am unable to meet you personally, and extend to me your first vote in my favour and where you are "committed" as some people say, your next best vote.

I however believe that there cannot be or anyrate should not be private commitments to vote in any election to public bodies. If that is so many of us will lose enthusiasm for public work, democracy will get demoralised and shift towards corruption irretrievable leading to utter cynicism.

C. V. L. NARAYAN, B.A., B.L. (Madras)
Dr. Es. Sc. POLITIQUES (GENEVA)
ADVOCATE, SUPREME COURT.
CHITTOOR (A. P.)

Edited, Printed and Published by N.Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)